THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

Monday, the 1st March 1954.

The House met in the Assembly Hall, Kurnool, at eleven of the Clock, the Speaker, (Sri N. Venkatramaiya) in the Chair.

I. QUESTIONS AND ANSWERS.

Starred Questions.

Short Notice Question

Loan to Andhra Handloom Weavers' Co-operative Society, Vijayawada.

*203-A Q.—Sri Pragada Kotaiah:—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) the date on which the loan of Rs. 20 lakhs was sanctioned to the Andhra Handloom Weavers Co-operative Society, Limited, Vijayawada, and how much of it was actually disbursed by 15th February 1954 to enable the said society to purchase the accumulated stocks of handloom cloth with the Primary Weavers' Co-operatives; and

(b) the conditions laid down by the Government as to the utilisation of the said loan?

The Hon. Sri D. Sanjivayya:—(a) The loan was sanctioned on 31-12-53. A sum of Rs. 5 lakhs was placed at the disposal of the Society on 11-2-54 and further instalments of the loan will be disbursed as and when required by the Society.

(b) The conditions laid down by the Government for the utilisation of the said loan are the following:—

(1) The loan shall bear interest at 5½% per annum.

(2) The loan shall be repayable in one instalment together with the interest within one year from the date of sanction.

(3) If any amounts are received from the Cess Fund towards the working capital of the society with the approval of the All India Handloom Board, they shall be set off against this Government loan.

[1st March 1954

(4) The scheme will be worked under the conditions laid down by the Registrar of Co-operative Societies and under his supervision.

Sri Pragada Kotaiah:—సాధారణంగా ఇలాంటి రాష్ట్రసహకార సంఘాలకు ఇచ్చేటటువంటి అప్పులమీాద రాష్ట్రసహకార బాంకు ఏమీా వడ్డీతీసుకుంటుంది? మీారు అదనంగా తీసుకుంటుంటే ఎందుకు తీసు కుంటున్నారు?

The Hon. Sri. D. Sanjivayya :— అవి అన్నీ ఆలోచించి న్యాయమైన interest fix చేసాము.

Sri M. Hanumantha Rao :—ఈ సహాయార్థం ఇచ్చినటువంటి loan పైన $5\frac{1}{4}$% interest చాలా ఎక్కువగావున్నదని ఇపుడు అంతర్జాతీయ ఆర్థిక అప్పులనూ, బ్యాంకి వడ్డీలనూ బట్టి చూసినా 4% మించకుండా వున్నదని అలాంటి ఈ interest ను తగ్గించే మార్గం ఏమైనా ఆలోచిస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—ప్రస్తుత పరిస్థితుల్లో interest లేకుండా ఇవ్వడానికి వీలులేదు.

Sri T. Nagi Reddi:—మొదటి ప్రశ్నకు సమాధానం చెప్పకుండా దాటివేసారు. Interest తగ్గిస్తారా అని అడిగితే, interest లేకుండా వీలులేదని జవాబు చెబుతున్నారు.

The Hon. Sri D. Sanjivayya:—Interest తగ్గించడానికి ఆలోచిస్తాము.

Sri C. V. K. Rao:—Cess fund ఎంత వస్తుంది అని గవర్నమెంటు అంచనా వేస్తోంది? తరువాత Registrar of Co-operative Societies నిర్ణయించిన షరతుల ప్రకారం వసూలుచేస్తారా? ఆషరతులను నిర్ణయించారా. లేదా?

The Hon. Sri D. Sanjivayya :— షరతులు కొన్ని నిర్ణయించారు Cess fund గురించి, పోయిన సంవత్సరంకంటె 1953-54 లో 40 లక్షలవరకు వచ్చింది. Exact figure చెప్పలేను. నోటీసు ఇస్తే చెబుతాను.

Sri S. Narayanappa:—ఇప్పుడు ఈ Co-operative Societies [illegible] relief schemes ఏర్పాటు మార్చి 31 వ

1st March 1954]

తారీఖుతో అంత్యమవుతుంది అని చెబుతున్నారు. దాన్ని extend చేయవలసిందిగా ఏర్పాటు చేస్తారా? ఈ అప్పు నిధినుంచి ఏమైనా డబ్బు కేటా యిస్తారా?

The Hon. Sri D. Sanjivayya :— ఆలోచిస్తాము?

Sri Pragada Kotaiah :—ఈరాష్ట్రచేనేతసహకారసంఘం ప్రాథమిక చేనేత సహకార సంఘాలనుంచి బట్టలు కొనడానికి నిర్ణయాలు చేయడానికి ప్రత్యేకమైన సంఘం ఏమైనా ఏర్పాటు చేసారా? రిజిష్ట్రారు విధించిన షరతులు ఏమిటో స్పష్టంగా తెలియ చేస్తారా?

The Hon. Sri D. Sanjivayya :— దీనికోసం ప్రత్యేకంగా ఒక కమిటీ నియమించ బడింది. అందులో President of Handloom Co-operative Societies, Business Manager of the Society, Regional Marketing Officer, Vijayawada, Special Deputy Registrar of Weavers Co-operative Society సభ్యులుగా వుంటున్నారు.

Sri Pragada Kotaiah :— బట్టల కొనుగోలు విషయంలో Registrar విధించిన షరతులు ఎలాంటివి?

The Hon. Sri D. Sanjivayya :— అవి ఇక్కడ లేవు. తెప్పించి మనవి చేస్తాను.

Sri C. V. K. Rao:—Co-operative Societies కు మాత్రమే కాకుండా చిన్నచిన్న weavers దగ్గరవున్న గుడ్డను కొనడానికికూడా సదుపాయం చేస్తారా?

The Hon. Sri D. Sanjivayya :— అటువంటిది ఏమీ లేదు. అయినా అదికూడా ఆలోచిస్తాము.

Sri R. Siddanna Gowd :— Distress conditions బట్టి interest free loans గా treat చేస్తున్నారా! లేకపోతే instalments లో వసూలు చేయడానికి ఉద్యమిస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—మీరు చెప్పినవి అన్నీ ఆలోచిస్తాము.

Reservation of Production of Dhoties and Saries to Handloom Industry.

*203-B. Q.—Sri Pragada Kotaiah :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state :—

(a) whether the Andhra Government are in receipt of a representation dated the 12th February last, from Andhra State Handloom Weavers' Congress stating that subsidy in any form might not help to solve the serious problem of growing unemployment among handloom weavers caused by the increasing competition of the textile mills and the Andhra Government should use their good offices to secure the reservation of the production of dhoties and saries to the handloom industry; and

(b) if so, the action taken thereon.

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—(a) No, Sir. The representation dated 12-2-1954 referred to has not been received by the Government so far.

(b) Does not arise.

Sri Pragada Kotaiah :— ఫిబ్రవరి 10 వ తేదీన ఆంధ్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగారు ప్రతికావిలేఖరులతో మాట్లాడుతూ చేనేత పరిశ్రమకు చీరెలు, దోవతులు కేటాయించే విషయాన్ని ప్రస్తుతానికి వదిలేసి, ఏదైనా అర్థిక సహాయంతో చేనేత పరిశ్రమను ఉద్ధరించడానికి ఆంధ్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వంతో కలిసి ఆలోచిస్తోంది అని ప్రకటన చేనారు. ఇది ప్రభుత్వం నిర్ణయం చేసిన విధాన మేనా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—నాకు తెలిసినంతవరకు కాదు. అటువంటి ప్రకటన ఎట్లావచ్చింది అనేది విచారణచేసి చెప్పాలి. కాని రంగు చీరెలకు సంబంధించినంతవరకు కేంద్రప్రభుత్వం వారినుంచి exemption వచ్చింది. అంచులువున్న పంచెలవిషయంలో 40% మించి ప్రత్యేకించి కేటాయించడానికి కేంద్రప్రభుత్వంఒప్పుకో లేదు. 1954 జూన్‌నాటికి Textile Enquiry Committee వారి report వచ్చాక కేంద్రప్రభుత్వం మళ్ళీ పరిశీలిస్తారనే ఆశవున్నది. చేనేత వారికి గట్టిగా సహాయం చేయువలసింది అని మన ముఖ్యమంత్రిగారు కేంద్ర పరిశ్రమల మంత్రికి వ్రాసారు. వారు ఏదోపత్రికలోపడిందిఅంటున్నారు. నేను కనుక్కోనిదే చెప్పడానికి వీలులేదు.

Sri B. Sankarayya :— చేనేత పారిశ్రామికుల విషయం పదే [illegible] ఆలోచిస్తున్నాం అని చెప్పారు. నూలుధరలు చేనేత పారిశ్రామికు [illegible] ఉండే విషయంలో ఏమిచేశారు ?

1st March 1954]

The Hon. S. B. P. Pattabhi Rama Rao :—సావకాశం యిస్తే వివరంగా మనవిచేస్తాను. చేనేతపారిశ్రామికుల విషయంలో చేయవలసినదంతా చేస్తాము.

Sri S. Vemayya :—అయ్యా, యీ ధోవతులు నూలుచీరలు కేటాయించడానికి కేంద్రప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పారు. దానికి కారణాలు ఏమని చెబుతారు ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—కేంద్రప్రభుత్వాన్ని అడగండి ఆప్రశ్న

Sri K. Subba Reddi:—నూలు ధరలను తగ్గించే విషయంలో కేంద్రం ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—అదికూడా కేంద్రప్రభుత్వాన్ని అడగవలసిన ప్రశ్న.

Sri T. Nagi Reddi:— అది మీచేతుల్లో లేకపోయినప్పటికీ మంత్రిగారి అభిప్రాయం తెలియచేస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—ఏఅభిప్రాయం?

Sri T. Nagi Reddi:—మిల్లుకు యిస్తున్న నూలుధరలు చేనేత వారికి యివ్వడానికి మంత్రిగారు సుముఖంగా వున్నారా లేదా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—చేనేత పని వారికి అన్నివిధాలా సౌకర్యాలు కలుగ చేయాలని మా అభిప్రాయము.

Sri T. Nagi Reddi :—Vague గా చెప్పడం ప్రారంభించారు. కేంద్రప్రభుత్వంతో వుత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నప్పుడు, మంత్రివర్గం direct గా యీ ధరలు యివ్వాలని తెలియచేశారా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. ఈమధ్యనేను ఢిల్లీ వెళ్ళినప్పుడు అక్కడ Industries మంత్రిగారితో యీ విషయం చర్చించాను కూడాను. మన రాజధానికి మాత్రం సంబంధించిన విషయంకాదిది. ఇది అన్నిరాష్ట్రాలకు సంబంధించిన విషయం. కనుక జాగ్రత్తగా పరిశీలించి ఒక నిర్ణయానికి రావలసి వుంటుందని చెప్పారు వారు.

[1st March 1954

Sri Pragada Kotaiah :—అయ్యా, ఈ చేనేత పరిశ్రామికులకు చీరలు ధోవతులు కేటాయించే విషయంలో ఒక కమిటీవేశారు. దాని నివేదిక జూనులోవచ్చిన తరువాత పరిశీలించి చెప్పవలెనని బదులు యివ్వడానికి వీలు లేదని భారతప్రభుత్వం స్పష్టంగా ఎలా చెప్పగలిగింది ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—కమిటీ రిపోర్టు వచ్చేలోగా 40% మాత్రం restrict చేశారు. ఎక్కువ చేయుడానికి సాధ్యముకాదని క్రిష్ణమాచారిగారు చెప్పారు.

Sri C. V. K. Rao:—ఈ విషయమై Chief Minister గారు Union Government కు వుత్తరం వ్రాశారని చెప్పారు. ఏమివ్రాశారు?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :— వివరాలు కావాలంటే నాకు notice యివ్వాలి. వ్రాశారని మాత్రం ఇప్పుడు చెప్పగలను.

Sri C. V. K. Rao :—ఏమివ్రాశారు?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—అంచు ధోవతులు కూడా చేనేతవారికి పూర్తిగా కేటాయించమని.

Sri Vavilala Gopalakrishnaiah:— నవారు నేత గృహపరిశ్రమగా వుంటుంది. దీని రక్షణకు నూలు సప్లయి చేయడానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—ఆలోచిస్తాం.

Sri S. Narayanappa:—Composite మిల్లులకు ఏవిధంగా నూలు సప్లయి చేస్తారో ఆరేట్లప్రకారం మన రాష్ట్రంలో చేనేతవారికి నూలు సప్లయిచేయడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—ఇదవరకు ఈ విషయం పదే పదే వివరించాము.

Sri K. Malakondayya:—అయ్యా, కేంద్రప్రభుత్వం యిచ్చేశ [illegible]న్నుంది 10, 12 రూపాయలు చేనేతవారి కివ్వడంవల్ల యీసమస్య [illegible]కాదు, అందుచేత ఆంధ్ర దేశంలో ఒక నూలుమిల్లు ఎందుకు [illegible]

1st March 1954]

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—ఇదివరకు చేనేతవారికి సహాయం చేసే వుద్దేశంతో గుంటకల్‌లో ఒక కోఆపరేటివ్ మిల్లు పెట్టారు. దానికి 15 లక్షల రూపాయలు ప్రత్యేకించారు ఈవరకే.

Sri R. Siddanna Gowd:—నూలు సరఫరా విషయంలో చేనేత వారికి మిల్లువారికి విచక్షణ ఎందుకు చూపించారో చెప్పగలరా ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—ఎంత మాత్రం విచక్షణ ఏమీ చేయలేదు. ఆవిషయం అంతా కేంద్రంచేతిలో నున్నది.

Sri D. Seetharamaiah :—ఈ గుంటకల్లు కో-ఆపరేటివ్ మిల్లుకు ఇతర మిల్లులకు ధరలో తేడా వున్నదే?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :—అది యిప్పుడే చెప్పడానికి వీలులేదు. కొంత అవకాశం ఇవ్వాలి.

Sri Pragada Kotaiah :—నూలు ధరల కంట్రోలు లేదు. మిల్లులు యిచ్చేటటువంటి నూలు సమస్యా పరిష్కారం చాల అసాధ్యం. ఆయాగ్రామాలలో వడుకు కదుర్లను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందా ?

The Hon. S. B. P. Pattabhi Rama Rao :—వడుకు కదురు నూలుగురించి తప్పక ఆలోచిస్తాం.

State Guests on Andhra State Inauguration Day.

204 Q.—Sri T. Lakshminarayana Reddi: Will the Hon. the Chief Minister be pleased to state:

(a) the expenditure incurred on the Andhra State Inauguration day on 1-10-1953 by the State;

(b) the number of State guests; and

(c) who they were?

The Hon. Sri T. Prakasam :—

(a) about Rs. 30,000.

(b) 39

*(c) A list of the State Guests is placed on the Table (a) of the House.

* (a) Vide Appendix I at Page 587 infra.

[1st March 1954

Inauguration రోజున ఖర్చయిన మొత్తం 30,000. గెస్టులసంఖ్య 39. లిస్టు తయారుచేసి టేబిలుమీద పెట్టాము.

Sri K. Govinda Rao :—ఈ లిస్టులో చాలమంది అధికారులు అనధికార్లువున్నారు. ఆంధ్రదేశములోని ప్రముఖులపేర్లు యిందులో కనబడవు. ఇది ఏ పునాదిమీాద తయారుచేశారో చెప్పగలరా ?

The Hon. Sri T. Prakasam :—తొందరలో తయారైన లిస్టు కనుక అటూయిటూ వుంటుంది.

Sri Vavilala Gopalakrishnaiah :—ఆంధ్రరాష్ట్ర సాధనకు వుపవాసంచేసి త్యాగం చేసిన స్వామీ సీతారాం, ప్రముఖ administrator రామమూర్తిగారికి ఆహ్వానాలు అందలేదని తమకు తెలుసునా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఆలిస్టు తయారుచేయుటం లో యీ ప్రభుత్వం బాధ్యత వహించదు. ఎందుచేతనంటే ఆ లిస్టు యీ ప్రభుత్వం form కాకముందు తయారయింది. ఈ ప్రభుత్వానికి ఏవిధమైన అవకాశంలేదు. అందుచేత దీనికి యీ ప్రభుత్వం ఎంత మాత్రం బాధ్యత వహించదు.

Investigation to construct tanks in Kanigiri taluk

*205 Q.—Sri G. Yellamanda Reddi:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the Government have completed the investigation at five places on Paleru river in Kanigiri taluk, Nellore district, to construct tanks;

(b) if so, when the Government propose to take up the works; and

(c) if not, why ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—(a) Preliminary investigation in respect of six sites has been completed. The site at Panduva gorge is found to be preferable. Final decision regarding its detailed investigation will be taken up after the necessary particulars have been collected and examined.

(b) In view of the answer to clause (a) it is too early to say when the scheme will be taken up for execution.

(c) Does not arise.

1st March 1954]

Loss in Godavari floods.

*206 Q.—Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Minister for Land [Revenue be pleased to state the estimated loss of property and death of cattle and men in the recent Godavari floods?

The Hon. Sri K. Koti Reddi :— (a) A statement containing the particulars required is placed on the table of the House. With regard to lives lost, it is West Godavari 1, East Godavari 91.

Sri S. Venkata Rao :—చనిపోయిన వాండ్ల కుటుంబాల కేమైన ప్రభుత్వము సహాయముచేసిందా ?

The Hon. Sri K. Koti Reddi :—చేస్తుంది.

Sri S. Venkata Rao:—ఎంత సహాయము చేస్తుందో తెల్పుతారా ?

The Hon. Sri K. Koti Reddi :—నిన్నటి దినము యిచ్చిన స్టేట్ మెంటులోనే యిచ్చినాను.

Sri T. Lakshminarayana Reddi :— గోదావరి ప్రాంతాల ప్రజలు మామూలు పరిస్థితులకు వచ్చువరకు ప్రత్యేక ఆఫీసరును వేసి ప్రభుత్వము వారికి ఎక్కువ యివ్వడానికి కృషిచేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—అక్కడ ఎక్కువ బాధపడ లేదు. Government యీ విషయమై ఆలోచిస్తుంది.

Sri C. V. K. Rao :—Enquiry Report లో ముఖ్యముగా అక్కడి జిల్లా అధికారులు చాల నిర్లక్ష్యము, అశ్రద్ధవహించినారని సత్యానాధన్ గారు అన్నట్లు ఉన్నది. దీని విషయమై ప్రభుత్వము ఏమి చర్య తీసుకుంది ?

The Hon. Sri K. Koti Reddi :—అది ఆలోచనలోవుంది.

(a) Vide Appendix II at page 589 infra

[1st March 1954

Sri T. N. Venkatasubba Reddi :—గోదావరి ప్రాంతాలలో వరదలవల్ల చాలనష్టమైందని అన్నారు. ఇప్పుడు తుంగభద్రా డామ్‌లోని నీటిని ఎక్కువగా ఉపయోగించుకోకుండ వుండడముచేత దానిలోనీరు ఎక్కువగా నిలిచిపోయింది. అనీరుగోదావరిలోని రైతులకు ఉపయోగ పడేటట్లు చూస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—మేము మొదటి ఒక లక్ష ఎకరాలకు క్రిష్ణాలో నీరు యివ్వాలనుకొన్నాము కాని ఇప్పుడు 35 వేల ఎకరాలకే ఉపయోగించుకుంటున్నారు. గోదావరి ప్రాంతానికి నీరు సప్లైచేయడము కష్టమని మూర్తిరాజుగారు, ఇంజనీర్లుకూడ సలహా యిచ్చారు. యీ నీరు అక్కడికి తీసుకోవడానికి వీలులేదు

Sri A. Venkatarama Raju :— అయ్యా, బ్రీచెస్ close చేయడానికి వాటిప్రక్కభూములలో 6-8 అడుగులవరకు త్రవ్వి అమట్టిని వేసారు. యీమట్టిని తీయడమువల్ల రైతులకు చాలనష్టము కలిగింది. అట్టి రైతులకు వెంటనే తగు నష్టపరిహారము యివ్వడానికి ప్రయత్నము చేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—బ్రీచెస్‌వల్ల కలిగిన నష్టానికి ఎవరికినష్ట పరిహారము యివ్వలేదు.

Sri T. Nagi Reddi :—బ్రీచెస్‌వల్ల కలిగిన నష్టముకాదు. బ్రీచెస్ close చేయడానికి ప్రక్కనున్నభూములలోని మట్టిని త్రవ్వి తీసివేసి నందున ఆ భూములకు నష్టమువాటిల్లినది. యీ నష్టాన్ని పూర్తిచేయ డానికి ప్రభుత్వము పూనుకుంటుందా ?

The Hon. Sri K. Koti Reddi:— అటువంటి వాటికి సంబం ధించిన వివరాలనుగురించి వాటికి నష్టపరిహారము ఎంతవరకు యివ్వాలో ఆలోచిస్తాము.

Sri N. Sivarami Reddi:— రాయలసీమ కరువు ప్రాంతమై నప్పటికి రాయలసీమ ప్రజలు గోదావరి వరద ప్రాంతాలవారికి సహా యముచేసిన సంగతి ప్రభుత్వానికి తెలుసు. అందువల్ల ప్రభుత్వానికి వారికింకా ఎక్కువ సహాయముచేసే బాధ్యతవుందా ? లేదా ?

The Hon. Sri K. Koti Reddi:—ఉంది అనుకుంటాను.

[1st March 1954

Sri B. Lakshminarasa Raju:—అధ్యక్షా యీ వరదబాధితు లకు ప్రభుత్వము చేసిన సహాయమే కాక విదేశాలనుంచి మరికొన్ని సహా యాలు మూడా వచ్చాయి. బట్టలు, పాలటిన్నులు అవి ఇంకా కలెక్టర్ల ఆఫీసులలోనే వున్నాయి వాటిని త్వరలో పంచిపెట్టించెదరా ?

The Hon. Sri K. Koti Reddi:—ఇదివరకే పంచిపెట్టామన్నారు. పంచిపెట్టేటట్లు చూస్తాము.

Sri G. Nageswara Rao:— గోదావరి వరదలలో సెంట్రల్ డెల్టాలో కొన్నివందల పక్కా యిళ్లు కూలిపోయాయి. గవర్నమెంటు బహుకొద్ది యిండ్లకుమాత్రమే చాల తక్కువ మొత్తమును అప్పుగా యిచ్చారు. అనగా రు 170000 లు మాత్రమే యిచ్చినారు. ఇంక మూడులక్షల రూపాయలు పక్కా యిండ్లకు అప్పుగా యివ్వవలసి వుందని క్రిందివుద్యోగులు ప్రభుత్వానికి ప్రపోజల్సు పంపారు. దానికి అనుగుణంగా డబ్బు శాంక్షన్ చేసారా ?

The Hon. Sri K. Koti Reddi :—ఇదివరకే ప్రభుత్వము కొంత డబ్బు sanction చేసింది. Applications లో ఏది సక్రమమైనదో గమనించి priority ని బట్టి, discretion ను బట్టి డబ్బు యివ్వవలసి యున్నది. అంతకుపైన హెచ్చుగాయిచ్చేపరిస్థితులు ఆంధ్రలోకనిపించవు.

Sri T. Nagi Reddi:—69050 ఇండ్లు తిరిగి కట్టవలసియున్నది. ప్రభుత్వము ఎన్నియిండ్లకు సహాయము చేయదలచినదో ఆ లెక్కలను యివ్వగలరా ?

The Hon. Sri K. Koti Reddi :—వేరే ప్రశ్న వేయాలి.

Sri T. Nagi Reddi :—ఎంతమొత్తమో చెప్పగలరా ?

The Hon. Sri K. Koti Reddi :—లెక్కలు నేనేమి తలలో పెట్టుకున్నానా ?

Sri V. Rama Rao :—అయ్యా, యీగోదావరి వరదలు వచ్చి నప్పటికి ప్రమాదము కలుగకుండ వుండుటకు శాశ్వతనివారణ చర్యలు తీసుకోడానికి ఆలోచిస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—అంతా ఆ సర్వేశ్వరునిపైన ఆధారపడివుంది. మేముచేసే ప్రయత్నాలు చేస్తాము.

[1st March 1954

Sri T. Nagi Reddi :—ఇది చెప్పడము సాధ్యముకాకపోవచ్చును. కాని ఎంతడబ్బు యిండ్లకు తిరిగి కట్టుకోడానికి ప్రభుత్వము Sanction చేస్తుంది?

The Hon. Sri K. Koti Reddi :—మీరు ప్రత్యేక ప్రశ్న వేస్తే సమాధానము యిస్తాను.

Sri T. Nagi Reddi :—ఇటువంటి loans 3½ కోట్లు రూపాయలని చెప్పారు. ప్రభుత్వంవారు యీ 3½ కోట్లరూపాయలలో ఎంత మొత్తాన్ని యిప్పటికి flood రిలీఫ్ కోసము యివ్వడానికి నిశ్చయించారు?

The Hon. Sri K. Koti Reddi :—చాలా బీదవారికి ఇండ్లు కట్టుకోడానికి సహాయంచేశారు. Middle class people కు loans గా కొంత యిచ్చారు.

Separation of Judiciary from the Executive.

*207 Q.—Sri G. Yellamanda Reddi :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state—

(a) whether the Government propose to extend the separation of Judiciary from the Executive to the entire State; and

(b) if so, where?

The Hon. Sri T. Viswanatham :—(a) & (b) : The Goverment have decided to extend the Scheme of Separation of the Judiciary from the Executive to West Godavari district only for the present.

(a) ప్రస్తుతం ఒక జిల్లాలో మాత్రమే యీ విధముగా విస్తృతం చేయుటకు, నిశ్చయించటమైనది. క్రిందటి పర్యాయము గవర్నరుగారి వుపన్యాసములో, దానిని గురించి, చర్చలు చేశారు.

(b) పశ్చిమ గోదావరి జిల్లాలో.

Sri K. V. Ramesam :—ప్రస్తుతం జుడిషియల్‌లో మెజిస్ట్రేట్ లుగా పనిచేస్తున్న వారిని, మునసబులుగాను, సివిల్ జడ్జీలుగాను మారుస్తున్నారు. అందువల్ల యిబ్బందులుగా వున్నవి. దీనికి సపరేట్‌గా ఒక కేడరును నియమిస్తారా?

The Hon. Sri T. Viswanatham :—మీరు మొదట చెప్పిన [illegible] కోరికంగా వున్నది. ఏమైనా, సపరేటుగా ఒక

1st March 1954]

కేడరును నియమించటం గురించి, ఏర్పాటుచేస్తాము. కొద్దికాలములో అయిపోతుంది.

Sri M. Bapayya Chowdari :—ఇప్పుడు యీ ఎగ్జిక్యూటివ్ నుంచి జడిషియరీను సపరేట్ చేయటానికి రాజగోపాలన్ కమిటీవారు నిర్ణయించారు. ఆ కమిటీ సూచించిన ప్రకారం ప్రభుత్వం ఏమైనా ఆలోచనలు జరుపుతారా ? లేక, త్రోసిపుచ్చుతారా ?

The Hon. Sri T. Viswanatham :— ఇందులో మూడు ప్రశ్నలు వున్నాయి. ఒకదానిని గురించి అడిగితే జవాబు చెప్పుతాను ?

Sri M. Bapayya Chowdari :—ఆ కమిటీవేసిన సూచనలను అమలు జరుపటానికి ప్రయత్నిస్తారా ?

The Hon. Sri T. Viswanatham :—దీనిని గురించి ఒక నెల రోజులలో తెలుస్తుందని చెప్పచున్నాను.

Sri K. Rajagopala Rao:—జూడిషియర్రీను ఎగ్జిక్యూటివ్ నుంచి విడదీయటం వల్ల ప్రయోజనాలు వున్నాయి ? ఏలాంటి ఫలితాలు వచ్చినవి?

The Hon. Sri T. Viswanatham :— వీటినుగురించి ఆలోచిస్తున్నాము.

Water Supply Scheme of Guntakal Municipality.

* 208 Q.—Sri S. Narayanappa : Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) Whether the second stage of the water supply scheme of Guntakal municipality has been sanctioned;

(b) if so, the action taken by the Government to commence the work;

(c) the time that the Government would take for completing the work; and

(d) whether the Government have ordered for necessary materials to execute the scheme ?

The Hon. Sri D. Sanjivayya:—(a) Administrative approval for detailed plans and estimate has been accorded.

(b) Designs and estimates for the second stage of the scheme are being finalised.

(c) The work is expected to be completed in 1957-58.

(d) Order for supply of pipes and specials have been placed.

Sri S. Narayanappa:—ఇప్పుడు గుంతకల్ జల్లా కేంద్రముగా చేయాలని ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్నారు. ప్రజలు త్రాగుటకు నీటికి చిరకాలంనుంచి చాలా యిబ్బంది పడుతున్నారని తెలుస్తున్నది. దీనిని గురించి ప్రభుత్వం శీఘ్రముగా ఏమైనా చర్య తీసుకుంటుందా ?

The Hon. Sri D. Sanjivayya:—దీనికి administrative sanction అయింది. ఇంకా, టెక్నికల్ శాంక్షన్ త్వరలో కావలసియున్నది. 54-55 లో పని ప్రారంభిస్తాము.

Levy on cloth.

*209 Q:—Sri Vavilala Gopalakrishnaiah: Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(*a*) whether the Andhra State received any part of the levy on cloth or any contribution therefrom, from the Central Government.

(*b*) if so, how much;

(*c*) how the amount has been utilized; and

(*d*) if no amount has been received, whether the Government have addressed the Central Government about it ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :-

(a) to (e) The attention of the Hon'ble Member is invited to the answer given on 6-1-1954 to Legislative Assembly Question No. 127 (Starred) put by Sri P. Kotaiah M. L. A.,

(d) Does not arise.

ది 6-1-1954 తేదీన యాశాసనసభా ముఖమున 127 నెంబరు ప్రశ్నకు శ్రీ ప్రగడ కోటయ్యగారికి జవాబుగా, మొదట భాగాలకు సమాధానము చెప్పబడింది. గౌరవసభ్యులు ఆ భాగాలలో జవాబులకు దృష్టిని మరలించవలసినదిగా కోరుచున్నాను. ఆఖరు దానికి సమాధానం చెప్పనవసరం లేదు.

Sri K. Siddanna Gowd :—How much of it is spent on

establishment and how much to relieve the distress of weavers?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—వీటి అన్నింటికి వివరాలు, వెనుక యివ్వబడినవి.

Sri Pragada Kotaiah:—ముఖ్యమంత్రిగారు చెప్పినది 53-54 సంవత్సరానికి. 54-55 సంవత్సరం ప్రారంభం కాబోతున్నది. ఆ సంవత్సరానికి సెస్సు ఎంత వచ్చింది?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—ప్రత్యేకించి ప్రశ్న వేస్తే చెపుతాను.

Sri Ch. Ramalingayya:—ఈ సెస్సులు సక్రమంగా వుపయోగ పడుతున్నవా? ఆంధ్రరాష్ట్రచేనేతసంఘములోకొంతమంది డైరక్టర్లు చౌకగా గుడివాడ కోఆపరేటివ్ వీవర్సు ఎంపోరియంలో స్వంతమునకు చౌకగా కొని హెచ్చుధరకు సంతలలో అమ్ముకుంటున్నారు. యీవిధంగా దుర్వినియోగం లేకుండా, జాగ్రత్తపడతారా?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—శ్రీ రామలింగయ్యగారు నాకు వ్రాశిపంపిస్తే అందుకు తగు శ్రద్ధతీసుకుంటాము.

Sri Vavilala Gopalakrishnaiah:—ప్రశ్నలు మరొకసారి వేసినప్పుడు పాతవి, జవాబులు చూసుకోమంటున్నారు. ఇట్లాగాకుండా, ఒక ప్రశ్నల కమిటీని వేసి ప్రశ్నలఅన్నింటిని జాబితాగా తయారుచేస్తే బాగుంటుంది. ప్రశ్న వేసినప్పుడు జవాబుచెప్పటం అవసరమని చెబుతున్నాను.

Mr. Speaker:—Even before the questions are sent to Government the office has been sifting the questions. By oversight this question might have escaped the attention of office, and so it is to the advantage of the House that the same question, said to have been answered by the Minister on an earlier date, has come up now.

Salur Municipality water-works scheme.

* 210 Q.—Sri K. Venkatanarayana Dora: Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(a) the stage at which the execution work of the Saluru Municipality water-works scheme is at present; and

(*b*) when the execution work will be completed ?

The Hon. Sri D. Sanjivayya :—The plans and estimates for the first stage of the Saluru Water Supply Scheme were sanctioned in 1949. The question of execution of the first stage of the scheme is under consideration by the Chief Engineer, P. W. D., (Ceneral and Buildings). A report called for from the Chief Engineer, in the matter is awaited.

Sri C. V. K. Rao :—1949 లో యీ స్కీము ఆలోచించామన్నారు. ఇప్పటివరకు ఎందుచేత అమలులో పెట్టలేదు? అమలులో పెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయటంలేదా ?

The Hon. Sri D. Sanjivayya:—ఒరిజనల్‌గా, ఎస్టిమేటు cost రు. 14900. అందులో రు. 3800 land acquisition ప్రత్యేకించి వుంది, అక్కడ ధరలు పెరిగిన కారణంచేత ఆ lands కు రు. 12000 లు కావలసియున్నది. అందువల్ల total estimate రు. 25000 ల వరకు పెరిగింది. త్వరలో పని ప్రారంభం చేస్తాము.

District Panchayat Officers in the State.

*211 Q.—Sri S. Vemaiah :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state:

(a) the number of District and Additional District Panchayat Officers in the State; and

(b) the number of Harijans out of them ?

The Hon. Sri P. Thimma Reddi :—(a) (i) District Panchayat Officers :—Eleven.

(ii) Additional District Panchayat Officers :—eleven.

(b) (i) District Panchayat Officers :—One.

(ii) Additional District Panchayat Officers:—Nil.

రాష్ట్రములో జిల్లా పంచాయితీ ఆఫీసరులు 11 మంది. అడిషనల్ జిల్లా పంచాయితీ ఆఫీసరులు 11 మంది.

(b) జిల్లా పంచాయితీ ఆఫీసరులలో ఒక హరిజన్ ఉన్నాడు. అడిషనల్ పంచాయితీ ఆఫీసరులలో హరిజనులు లేరు.

Sri S. Vemaiah :—అయ్యా, ఉద్యోగాలలో హరిజనులకు 16⅔% representation అయినా ఉండేటట్లు చేయటానికి ప్రభుత్వము ప్రయ [illegible]

1st March 1954]

The Hon. Sri P. Thimma Reddi :—ప్రయత్నము చేస్తాము కాని, సమయానికి వాళ్లు applications పెట్టేటట్లు గౌరవసభ్యులు చూడాలి.

Sri B. Appalaswami :—ఈ ఉద్యోగస్తులను వేసే అధికారిఎవరు?

The Hon. Sri P.Thimma Reddi :—ఈ ఉద్యోగాలు నిర్ణయం చేసేటప్పుడు అర్జీలు పెడితే, తరువాత ఎవరు ఈ ఉద్యోగస్తులను వేసేది తెలుస్తుంది.

Licences of Motor Drivers and Conductors.

*212 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether it is a fact that drivers' and conductors' licences are suspended by District Superintendents of Police before any case against the driver or conductor is filed; or without filing any case against the driver or conductor; or before the driver or conductor is found guilty by a Court of Law for breach of traffic rules or any Act?

The Hon. Sri N. Sanjeeva Reddi :—The answer is in the affirmative. Departmental action and criminal prosecution are quite different and distinct and both are provided for in the Statute. It is not necessary that an offender should have been prosecuted in a Court of Law before departmental action is taken to punish him.

Sri K. Krishna Rao :—ఈ రెండు Departmental punishments అయిన తరువాతనే కోర్టులోని విచారణకు పంపి శిక్షవేయడం యివి జరుగుతున్నాయా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—కోర్టులో శిక్షవిధిస్తేతప్ప శిక్ష విధించకూడదని ఎక్కడాలేదు.

Sri K. Krishna Rao :- అయితే, ఇప్పుడు అతను తప్పుచేశాడు అని రిపోర్టు వస్తూనే punishment చేస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—రిపోర్టు వస్తేనే, విచారణకు వేస్తాము. దానిని విచారణచేస్తాము.

Sri K. Krishna Rao :—అయితే కోర్టువిచారణ దేనికి.

The Hon. Sri N. Sanjeeva Reddi :—కోర్టు విచారణ అన్నిటికి అవసరంలేదు. పెద్ద బ్రహ్మాండమైన తప్పులు చేసినప్పుడే తప్పకుండా కోర్టులకు పోతుంది. చిన్నతప్పులకు చిన్న punishment సరిపోతుంది.

Sri C. V. K.Rao :—అధ్యక్షా, ఈ complaints చేసేవారు, శిక్ష వేసేవారు ఒకరే ఉంటున్నారా ? అయితే యిదిసబబేనా?

The Hon. Sri N. Sanjeeva Reddi:-సాధారణంగా చిన్నచిన్న ఉద్యోగులు complaint చేస్తే, వాటిని పెద్దఉద్యోగులు విచారణచేసి suspend చేసి తగిన శిక్ష విధిస్తారు. కనుక ఈ ఉద్యోగులు వేరువేరుగా ఉంటారు.

Gazetted Officers in Religious Endowments Department.

* 213 Q.—Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Minister for Finance and Law be pleased to state the number of gazetted officers working in the Religious Endowments Department in this State?

The Hon. Sri T. Viswanatham :— The following are the Gazetted posts in the Hindu Religious and Charitable Endowments (Administration) Department.

1	...	Commissioner	Head Quarters
1	...	Personal Assistant to the Commissioner	
1	...	Deputy Commissioner	Muffasil
8	...	Assistant Commissioners	

Total 11

ఈ క్రింది gazetted posts ఉన్నాయి.

1 కమీషనర్.

1 పర్సనల్ అసిస్టెంటు (to the Commissioner)

1 డిప్యూటీ కమీషనర్

8 అసిస్టెంటు కమీషనర్లు.

Sri T. Nagi Reddi :—ఇప్పుడు చెప్పినటువంటి posts అన్ని ఇప్పటికీ ఉన్నాయా, అందులో ఏమైనా fill up చేయవలసినవి ఉన్నాయా ?

The Hon. Sri T. Viswanatham :—కమీషనర్ post ఒకటే fill up చేయవలసియున్నది.

Sri M. Bapayya Chowdary :—కమీషనర్ post ఒకటే fill up కావాలి అని మంత్రిగారు సెలవిచ్చారు. ఎందువల్ల దానిని ఇంత వరకు fill up చేయలేదు. దానికి qualified persons లేకనా, లేక అది ఇంకా ఆలోచనలో ఉన్నదా ?

The Hon. Sri T. Viswanatham :—ఇన్నాళ్లు ఉండినటువంటి కమీషనర్‌ను మరొక స్థానమునకు వేసినందున ఈ స్థానము ఖాళీ అయినది. ఇప్పుడు ఆస్థానములో రెండవవారిని వేయవలసియున్నది.

Sri G. Sivasankara Reddi:—May I know the number and names of I. A. S. and I. C. S. officers in this Department.

The Hon. Sri T. Viswanatham:—ప్రస్తుతము వీరు లేరంటే!

Sri C. Subbarayudu:—Assistant Commissioners posts, direct recruitment ద్వారా fill up చేస్తున్నారా, లేక promotions ద్వారా చేస్తున్నారా? రెండు విధాలా చేస్తూయుంటే, ఏదానికి ఎంత percentage ప్రకారం చేస్తున్నారు?

The Hon. Sri T. Viswanatham:—ఇందులో ఒక ఖచ్చితమైన నిర్ణయమేమి లేదు. అయితే, 50 percent recruitment ద్వారా చేయాలని ఆలోచన చేస్తున్నాము.

Sri Pillalamarri Venkateswarlu:—ఇప్పుడు మంత్రిగారు ఈ డిపార్టుమెంటులో ఒక Commissioner, ఒక P. A. ఒక డిప్యూటీ Commissioner, 8 Assistant Commissioners ఉంటున్నారని చెప్పారు. ఇంతమందియొక్క అవసరమున్నదా? లేకపోయిన, ఈ సంఖ్యలను తగ్గించడానికి ప్రయత్నము చేస్తారా?

The Hon. Sri T. Viswanatham:—ఇప్పుడు వస్తున్న complaints బట్టి చూస్తే, ఈ సంఖ్య అసలు సరిపోనట్లు కనిపిస్తుంది. complaints తగ్గిపోయినట్లైన, వీరినికూడ తగ్గించడానికి అవకాశముంటుంది.

Audit Fee collection from Co-operative Societies and Central Banks.

*214 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(*a*) whether it is a fact that the audit fee levied on co-operative societies as remains uncollected or irrecoverable, is collected from co-operative central banks to which the respective societies are affiliated, and whether it is a fact that central banks are asked to show such amounts collected from them by the Government as suspense advances ;

(*b*) whether advance similar to clause (a) are collected from central banks in respect of supervision charges and inspection charges due to Government, but are uncollected or irrecoverable from stores and weavers societies;

(*c*) whether a draft bye-law authorizing procedure in (a) and (b) has been issued by the department for adoption by central banks and societies and if so, whether such bye-laws were adopted; and

(*d*) in the case of advances in (a) and (b) whether the Government guarantee the recovery of such advances by central banks from either the societies or from the Government ?

The Hon. Sri D. Sanjivayya :—

(a) No such instructions were issued

(b) No such instructions were issued to Central Banks.

(c) No draft by-law authorising such procedure has been suggested by the Department.

(d) Does not arise.

Sri K. Krishna Rao :—ఇప్పుడు actual గా జరుగుతున్నది ఏమిటంటే గవర్నమెంటుకు రావలసిన audit fees recover కాక పోయినా irrecoverable అయినా, అటువంటివాటిని Central Banks నుండి వసూలుచేస్తూ గవర్నమెంటుకు credit చేస్తున్నారు. ఇది జరుగు తున్నటువంటి విషయము. ఈవిధంగా చేయుటకు గవర్నమెంటు authorise చేశారా?

The Hon. Sri D. Sanjivayya :—ఆ విధంగా authorise [illegible], ఆవిధంగా జరుగుతున్నదని అనుకోలేదుకూడ.

Sri Pragada Kotaiah :—ఈ చేనేత సహకార సంఘముల నుండి supervision fees collect చేయడం కోసం Central Banks, supervision fee ఇవ్వాలని department నిర్బంధంగా ప్రయత్నము చేస్తున్నారు. అది ప్రభుత్వమునకు తెలుసునా?

The Hon. Sri D. Sanjivayya :—ఆవిధంగా ప్రయత్నంచేస్తున్న సంగతి నాకు తెలియదు. ఆ విధంగా ప్రయత్నం చేస్తున్నవారు ఎవరో తెలియజేస్తే ఆవిధంగా చేయకూడదని నేను వారికి తెలియజేస్తాను.

Sri D. Seetharamiah :—అధ్యక్షా, ఈ ఆడిట్ ఫీజ్ వల్ల, ఈ సంఘాలు చాలా బాధపడుతున్నాయి. వీటిని తగ్గించడానికి జూనియర్ యిన్స్పెక్టర్లను నియమించుటకు ప్రభుత్వము యోచనచేస్తుందా?

The Hon. Sri D. Sanjivayya :— ఆలోచన చేస్తున్నారు.

Sri D. Seetharamaiah :—మార్గాలు?

The Hon. Sri D. Sanjivayya :—ఆలోచన చేస్తున్నారు.

Sri M. Venkatasubba Reddi:—ప్రస్తుతము audit fees levy చేయబడుచున్నది. Co-operative Sub Registrar ఒకరకంగాను, Co-operative Senior Inspector ఒకరకంగాను, Junior Inspector మరొకరకంగాను ,దినవారి పద్ధతిమీద విధించుచున్నారు. అనగా audit ఎన్నిదినాలు జరిగితే, అన్నిదినాలను బట్టి కొంత అక్రమంగా ఈ fees వేయబడుతున్నది. ఈ విధంగా కాకుండా, turn-over పైన audit fees విధిస్తే న్యాయంగా ఉంటుంది. కనుక ఆవిధంగా చేయడానికి ఆలోచనచేస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—తప్పకుండా ఆలోచన చేస్తాము.

Abolition of District Food Production Committees.

*215 Q.—Sri T. Lakshminarayana Reddi :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) why the District Food Production Committees are abolished; and

(b) the amount spent on the travelling allowances of the members to attend the meetings in 1952-53 in Anantapur District?

[1st March 1954

The Hon. Sri K. Koti Reddi :—

(a) The District Food Production Committees were abolished and their functions transferred to Project Advisory Committees in Community Project Districts and to the District Planning Boards in other Districts with a view to co-ordinate the work of various Departments with reference to the enlarged scope of the Grow More Food Campaign as all round Rural Development, and execution of Five Year Plan.

(b) B. 2087—14—0

Sri K. Govinda Rao :—కమ్యూనిటీ ప్రాజెక్టులు లేనిచోట్ల Planning Boards వేశామని అన్నారు. గత నాలుగు నెలలనుండి, ఈ Planning Boards పని చేస్తున్నాయా ?

The Hon. Sri K. Koti Reddi :—పనిచేస్తున్నాయని ఎందుకు అనుకోకూడదు. గవర్నమెంటుకు వచ్చిన information బట్టి పనిచేస్తున్నాయనే అనుకొంటున్నాము.

Sri M. Narayanaswamy :—గుంటూరు జిల్లాలో ఇంతవరకు ఒకసారి కూడ ఈ planning board సమావేశము కాలేదు. కనుక ఇతరజిల్లాలో ఇది సమావేశమైనట్లు రిపోర్టు వచ్చిందా ?

The Hon. Sri K. Koti Reddi :—Detailed information కు ప్రత్యేక ప్రశ్నవేస్తే చెప్పగలను.

Sri C. Subbarayudu :—ఈ Food Production meetings లో తీర్మానం చేటటువంటి తీర్మానాలు చర్యతీసుకోడానికి సంబంధించిన departments కు పంపించడం జరుగుతూయుంటుంది. దానివల్ల ఆలస్యం అగును. అట్లుకాకుండా అక్కడికి అన్నిడిపార్టుమెంటులవారు వస్తారు. గనుక investigation కు సంబంధించినటువంటి స్కీములగురించి అక్కడే direct గా అందరు కలిసి విచారణ చేయడానికి అధికారము ఇస్తారా?

The Hon. Sri K. Koti Reddi :—చిన్నచిన్న స్కీములను కలెక్టరు అక్కడ ఉండే Engineers investigate చేస్తున్నారు. పెద్ద స్కీములు పెద్దఇంజనీర్లు చేయవలసియుంటుంది. మొట్టమొదట Executive Engineer, తరువాత Superintending Engineer, తరువాత Chief Engineer investigate చేస్తారు.

Sri C. Subbarayudu :—P.W.D. కి సంబంధించిన స్కీములు

1st March 1954]

గురించి ఈ విధంగా Executive Engineer, Superintending Engineer, Chief Engineer, ఒకరు అయినతరువాత ఇంకొకరు విచారణ చేయడానకి 6 మాసములు పడుతుంది. ఆవిధంగా time వృథాకాకుండా వాటికి సంబంధించిన అందఱు హాజరుఅయి కలసి విచారణచేయడానికి వారికి అధికారము ఇస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi:—మొదట ఏ దానికి investigation అవసరము, వేటిని investigation చేయాలో నిర్ణయించుకోవలసియుంటుంది. ఎందుకంటె investigation కొరకు కొన్నిలక్షలు ఖర్చుచేయవలసి యుంటుంది. ఈ విషయములో ప్రతి Engineer కు సర్వాధికారము ఇస్తే P. W. D. వారి ఖర్చుకంటె, ఈ investigation ఖర్చు ఎక్కువ అయిపోతుంది. కనుక ఏ ప్రాజెక్టు investigation చేయాలో ప్రభుత్వము నిర్ణయించుకొన్న తరువాత పరిశీలనకు పంపించాలి. ప్రతిదానికి investigation మొదలు పెడితే చాల ఖర్చుఅవుతుంది.

Sri T. Lakshminarayana Reddi:—ఇదివరకుDistrict Food Production Committee స్థానాలలో District Planning Boards ను నియమించారు ఆ Boards ను వేసిన జిల్లాలలో ఒక కమిటీగూడా ఆచరణలోకి వచ్చినట్లు, అవి చేసిన తీర్మానాలు ఆచరణలో పెట్టినట్లు కనబడదు. వీటిలో M. Ps. అధికార్లు, అనధికార్లు అందరూ వున్నారు. కాబట్టి యీ కమిటీలు చేసిన తీర్మానాలను ఆచరణపెట్టటానికి ప్రభుత్వం కృషిచేస్తుందా?

The Hon. Sri K. Koti Reddi:— Food Production Committees చేసే తీర్మానాలు అన్నీ ఆచరణలో పెట్టటానికి సాధ్యము కాదు. అవి సాధ్యమా, అసాధ్యమా అనే విషయం ఆలోచించవలసి యున్నది. సాధ్యమైనవి, అవసరమైనవి, ఉపయోగమైనవి అయితే, అవి ఆచరణలో పెట్టకపోతే, వాటిని ఎక్కడపెట్టలేదో ప్రభుత్వం నోటీసుకు తీసుకురండి. ప్రభుత్వం ఆ విషయం పరిశీలిస్తుంది.

Sri K. Govinda Rao:—గత రెండు సంవత్సరాలనుంచి మా జిల్లాలలో యీ Food Production Committees చేసిన తీర్మానాలు ఒకటి గూడా అమలుజరుగలేదు. ఆ తీర్మానాలను అమలులోనికి తీసుకు రావటానికి Planning Boards కు అధికారాలు యిస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—బహుశ Planning Board

వారు కమిటీలు చేసినతీర్మానాలు ముఖ్యమైనవి కాదని వూహించారేమో ?

Regional Transport Officers.

* 216 Q.—Sri S. Vemayya : Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the number of Regional Transport Officers in the State;

(b) the number of Harijans out of them; and

(c) the number of Harijan employees in the Transport Department ?

The Hon. Sri N. Sanjeeva Reddi:—

(a) 11 (Eleven)
(b) 1 (One)
(c) 5 (Five)

Sri M. Bapayya Chowdari :—ఈ Regional Transport Officers ను direct గా select చేస్తున్నారు. వారిని promotion మీద కూడా తీసుకుంటున్నారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఇప్పుడు యీ ప్రభుత్వం వచ్చినతరువాత అట్లాంటివి తెలుగుజిల్లాలలో చేయలేదు. ఖాళీవచ్చినప్పుడుగదా, అట్లాంటిది ఆలోచనవచ్చేది.

Sri S. Vemayya :—అధ్యక్షా, ఈ R. T. Os. ఏమైనా report పంపించారా ? ఈ Bus లలో ఎక్కడచూచినను overload అవుతువున్నాయి. కొత్త permits యిచ్చిన నెల్లూరు కోవూరు రూటులో పంపించారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఈ ప్రభుత్వమువచ్చిన తరువాత R. T. Os. అందరు కలసి పంపించడము అనేదిలేదు. ఏదైనా ఒక రూటులో overload అనేది వుండవచ్చు. అంతేగాని ప్రతి R. T.O. మన్నా రిపోర్టు పంపవలెననేది జరగడము లేదు.

Transfer of Senior Inspectors of Co-operative Societies.

*217 Q. Sri K. Krishna Rao :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to

1st March 1954]

(*a*) whether there is any rule that Senior Inspectors of Co-operative Societies should be transferred after three years of continuous service in any particular district;

(*b*) whether it is a fact that some Senior Inspectors of Co-operative Societies are kept more than three years or four years in any one district; and

(*c*) if so, the basis on which the discrimination made between Senior Inspectors liable to transfer even after three years of service in any district and Senior Inspectors not liable to transfer even after three years of service is ?

The Hon. Sri D. Sanjivayya :—(a) No, Sir, There is no such rule; but executive instructions were issued by the Government in 1939, that executive officers of Co-operative Department should not as a general rule be retained in the same place for more than 3 years.

(b) In some cases owing to the exigencies of service officials are retained at the same place for over 3 years.

(c) No question of discrimination arises as the retention of such staff for more than 3 years in the same place is done only in the exigencies of service.

Sri Pragada Kotaiah :- అయ్యా, యీ Senior Inspectors, నూరు రూపాయిలవరకు జీతాలు వుండేవారిని యీ 11 జిల్లాలలో ఎక్కడికైనా, transfer చేస్తున్నారు. కాబట్టి యికముందు ఒకే జిల్లాలో మాత్రమే వుండటానికి permit చేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya:—ఆలోచిస్తానండి. Senior Inspectors ఒకేచోటులో దరిదాపు 15 సంవత్సరాలకు వుండే కేసులు నాకు తెలుసు. Registrar వారిని 3 సంవత్సరాలకు పైగా నిలవవున్న వారి లిస్టు పంపమని అడిగాను.

Sri S. Vemayya :— అధ్యక్షా ! కొన్ని సొసైటీలకు ఒక senior inspector వున్నారు. వారి స్థానములో Junior Inspectors ను వేస్తే ఖర్చు తక్కువ అవుతుంది. కాబట్టి, ఆసొసైటీలకు ఈఖర్చుతగ్గే విషయములో ప్రభుత్వము ఏమైనా ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya :—అది నిజంగా భరించరాని ఖర్చు అయితే Junior Inspectors ను వేయటానికి ప్రయత్నం చేస్తాము.

[1st March 1954

Loans for manures.

*218 Q.—Sri G. Yellamanda Reddi :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) whether the Government sanction loans for the purchase of manures for irrigated millets like ragi, sajja and korra;

(b) if so, when and why; and

(c) if not, why?

The Hon. Sri K. Koti Reddi :—

Clause (a) : Yes.

Clause (b) : Loans are sanctioned on personal security in cultivation season to help the ryots for purchasing seed and manure in time.

Clause (c) : Does not arise in view of answer to clause (b).

Sri B. Sankarayya :—ఈ ఎరువులకు యిచ్చే అప్పులు సకాలములో యివ్వడంలేదు. రైతులు అడిగిన ఎరువులు యివ్వకుండా Sulphate ఎరువుతీసుకోవాలని నిర్బంధం చేయుడంవల్ల రైతులకుచాలా చిక్కులు వున్నవి. ఇకముందు యిటువంటి నిర్బంధాలు చేయకుండా రైతులు అడిగిన ఎరువులుకు అప్పు యిచ్చేటట్లుగా ప్రభుత్వము ఏర్పాటు చేస్తారా ?

తరువాత పాడిపంటలు అనే పత్రిక కొనమని రైతులను నిర్బంధం చేయడం, కొనకపోతే, ఎరువులకు అప్పులు యివ్వజాలమని చెప్పడం జరుగుతున్నది. అటువంటి నిర్బంధంచేయకుండా చూస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—కొంతమంది cash యివ్వమంటారు. కొంతమంది ఎరువులుయివ్వమంటారు. చిన్నచిన్న రైతులు cash తీసుకొని ఆపనికి వుపయోగించుకోకుండా ఉండడమువల్ల చాలామటుకు ఎరువులనే యివ్వాలని instructions వున్నవి. గవర్నమెంటువారే seeds కొంతవరకు పోగుచేసి, seedsరూపములో కూడా యిస్తారు.

"పాడిపంటలు" అనే పత్రికతీసుకోకుండా వుంటే, యీ administra-[illegible] సంగతి రైతులకు తెలియదు. ఎరువులు తీసుకొని కొంతమంది [illegible]న్నారు. ఈ పత్రికలో ఎరువుల ఉపయోగము అంతా

1st March 1954]

తెలుపుతుంది కాబట్టి, రైతులకు వుపయోగమనే, యీ పత్రికను ప్రభుత్వంవారు ప్రచురించుచున్నారు. ఈపత్రికవల్ల రైతులకు వుపయోగమేకాని, అనుపయోగము అని ఎవరూ చెప్పవీలులేదు. కాబట్టి రైతులు యీ పత్రికను తప్పకుండా కొనమని చెబుతున్నాను.

Sri K. Venkayya :—రైతులు మామూలుగా ఎరువులు కొనుక్కోటానికి డబ్బు కోరుతూవుంటారు. ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటు వారు డబ్బు యివ్వము, డబ్బుకు బదులు ఆఖరిదుకు ఎరువులు యిస్తామంటున్నారు. ఆవిధంగానైతే రైతులకు చాలా యిబ్బందులు కలుగుతున్నవి. వారి యిష్టము వచ్చిన ఎరువులు కొనుక్కోటానికి వీలుగా డబ్బురూపముగానే యీ అప్పులు యిచ్చేటట్టుగా ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—ప్రయత్నం చేస్తాము.

Sri C. Ramalingiah:—రైతులకు కావలసిన ఎరువులు యివ్వకుండా మరొకరకమైన ఎరువులను అప్పుగా యిస్తామంటున్నారు. తీసుకుంటేనే గాని వీలు లేదని నిర్బంధం చేస్తున్నారు. ఇటువంటి నిర్బంధ విధానము లేకుండా ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

The Hon. Sri K. Koti Reddi:—ఇందులో నిర్బంధమేమిలేదు. Advice అంటాను. ఫలానా ఎరువు తీసుకొని పొలాలకువేస్తే పంటబాగా పండుతుందని, ఆ ఎరువు మంచిదని రైతులకు ప్రభుత్వం advice చేస్తే, అది నిర్బంధం అని అనటానికివీలు లేదు. కాబట్టి Agricultural Department యిచ్చే సలహాను పాటించి రైతులు ఎరువులు తీసుకొంటే బాగుంటుందని అంటున్నాను.

Sri C. Ramalingiah:— ఎరువులు మంచివి, చెడ్డవి అని కాదు. గవర్నమెంటువారి వద్దనున్న స్టాకును రిలీజు చేసుకోటానికి యిదొక మార్గంగా ప్రభుత్వం అవలంబిస్తున్నదా ?

The Hon. K. Koti Reddi :—మంచివి కాబట్టే, గవర్నమెంటు వారు స్టాకుచేసిపెట్టారు. రైతులసౌకర్యాలకొరకే ఆవిధంగా స్టాకుచేశారు. Government of India కు సంబంధించిన స్టాకు తెప్పించి అమ్మే పద్ధతిలో? మంచిఎరువులనే, గవర్నమెంటు తెప్పించి యిస్తున్నారు. వీటిలో వుంటే నష్టము ఏమిటో నాకు తెలియదు.

Sri B. Lakshminarasaraju:— ఏ ఏభూములలో ఏ ఏరకపు ఎరువులు వేస్తే బాగా పండుతుందో, అనుభవంగల రైతులకే తెలుస్తుంది. కాబట్టి, వారుఅడిగిన ఎరువులు యివ్వకుండా వేరేరకపు ఎరువులుయిస్తామంటున్నారు. ఇందువల్లనష్టపడడం సంభవిస్తున్నది. కాబట్టి రైతులుకోరే ఎరువులు యిప్పించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా?

The Hon. Sri K. Koti Reddi :—నేను ఎన్నోపార్లు ఎరువులు తెచ్చాను. నాకుగూడా వారు సలహాయిచ్చారు. వారుచెప్పింది తెచ్చి వేశాను. నేనుదానివల్ల పంటలోలాభంపొందాను. అదేవిధంగా రైతులకు ప్రభుత్వం యిచ్చే ఎరువులలో తప్పు యేమియులేదు. అయితే నిర్బంధం మాత్రంచేయరు. నిర్బంధం చేయవద్దంటే అవిధంగా instructions యివ్వటానికి నాకేమి అభ్యంతరములేదు.

Sri Saka Venkata Rao:—ఎరువులనేది cash రూపములో యిస్తే యితరత్రా వుపయోగించు కుంటున్నారని మంత్రిగారు శెలవిచ్చారు. అటువంటి సందర్భములో ఎరువులు కూడా తీసుకొని అది cash గా మార్చుకుంటున్నారనేసంగతి మంత్రిగారికి తెలుసునా ?

The Hon. Sri K. Koti Reddi :— ఇదంతా పరీక్షచేసే టట్లైతే ప్రభుత్వానికి సాధ్యమయ్యేదికాదు. ప్రభుత్వానికి యీచిన్నచిన్న విషయాలను పరిశీలించడానికి వీలవుతుందా ? రైతులకు యిచ్చిన ఎరువులు సక్రమంగా వుపయోగించుకుంటారని ప్రభుత్వం మంచి ఎరువులను తెప్పించి యిస్తున్నది. అటువంటివి చిన్నచిన్న రైతులు ఎవరో బీద వారుగావుండేవారు చేస్తారనుకుంటాను.

Sri G. Rama Rao:—మంత్రిగారు ఎరువులు సంగతి బాగా తెలుసునని చెప్పారు. ఆయన Absentee landlord ఆ ? లేక రైతా (Peasant) ?

Mr. Speaker:—It is not relevant to this question.

Sri K. Malakondayya:— సముద్రతీర ప్రాంతాలలోనూ, యిసుక ప్రాంతాలలోను ఎక్కువగా ఎరువులమీద ఆధారపడి పనిచేసే వారికి, యీ అప్పులు యివ్వడంలో ఆలస్యము జరుగుచున్నది. వారు [illegible]లో ఎరువులు తెచ్చుకోలేకపోతున్నారు. సకాలంలో రైతు[illegible]గా ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

1st March 1954]

The Hon. Sri K. Koti Reddi:—అలాంటివి జరుగుతూవుంటే, ఆలా జరుగకుండా వుండటానికి తప్పకుండా instructions యిస్తాము.

Sri K. Subba Reddi:—రైతులకు అప్పులుయిచ్చే విషయంలో నిర్బంధ పద్ధతిమీద జరుగుతున్నదని తెలుతున్నది. Agricultural Department వారు రైతులకు కావలసిన ఎరువులు యివ్వవలసిన యిచ్చిన ఎరువులను తీసుకొని అవి విక్రయించుకొని లాభాలు పొందు తున్నారు. కాబట్టి యిటువంటి నిర్బంధ విధానము మారుస్తారా?

The Hon. Sri K. Koti Reddi:— ఈ విషయం యిదివరకే చెప్పాను. అది advice గాని నిర్బంధం కాదు. దానివల్ల యిబ్బంది ఏమిలేదు. అయినా అలాచేయకుండా ఏర్పాటుచేస్తాను.

Sri B. Sankarayya :—పాడిపంటలు అనే పత్రిక రెండు అణాలు వున్నది అని మంత్రిగారు చెప్పారు. రైతులవద్ద వసూలుచేసేది సంవత్సరంచందాగాని, రెండుఅణాలుకాదు. చదువురాని రైతులను మూడు సార్లు ఎరువులకు వచ్చినప్పుడు 3 సంవత్సరాల చందా కట్టమని Agricultural Department వారు నిర్బంధం చేస్తున్నారు. ఈవిషయం మంత్రిగారికి తెలుసునా? ఇకముందు నిర్బంధం తొలగిస్తారా?

The Hon. Sri K. Koti Reddi:—Agriculture Department వారు ఆవిధంగా చేయడంవల్ల వారు అంత పనికిమాలినవారు అని అనుకోను. అదంతా నిర్బంధం అంటే వారు అలాచేయవద్దని instructions యిస్తాను. వారు యిచ్చేది advice గాని మరేమికాదు. ఆపత్రిక నిర్బంధం చేసే పత్రికకాదు. advice యిచ్చే పత్రిక. అది రైతులకు లాభించే పత్రిక.

Sri C. V. K. Rao :—మంత్రిగారికి Agriculture Portfolio కూడా యిచ్చారా?

The Hon. Sri K. Koti Reddi :— లేదు. మొదట ఎరువుల distribution అంతయు రివిన్యూ డిపార్టుమెంటులో వున్నది. ప్రభుత్వం ముందు కలెక్టర్లకు పంపుతుంది. కలెక్టర్లు తరువాత Agriculture Department కు యిస్తుంది. ఈ distribution అంతయు రివిన్యూ డిపార్టుమెంటు ద్వారా జరుగుతున్నది గనుకనున్నూ నాకు రెవిన్యూ portfolio వున్నందువల్ల నేను జవాబు యిచ్చుచున్నాను.

GOVERNMENT RESOLUTION RE:

ESTABLISHMENT OF HIGH COURT FOR THE STATE OF ANDHRA

(Contd.)

Mr. Speaker :—The question hour is over. We shall now resume discussion on the High Court Resolution.

Sri T. Nagi Reddi :—అధ్యక్షా, ఆంధ్రరాష్ట్రం యేర్పడిన తరువాత మనలను యెదుర్కొంటున్న ప్రధాన సమస్యకు సంబంధించిన రెండవ భాగములో వున్నాము. ఈ రెండవ భాగంలోని సమస్య మనలను యేవిధముగా యెదుర్కొంటున్నదీ అనే విషయము, ఆంధ్ర రాష్ట్రము యేర్పడక ముందే ఆంధ్రశాసనసభ్యులు తొలిసారి మద్రాసులో సమావేశము అయినరోజున Communist Party ఆనాడే యీసమస్యను యీవిధంగా యెదుర్కోవలసి వస్తుందని చెప్పనేచెప్పింది. అందువల్ల విశాఖపట్నములో రాజధానికి బదులుగా యిప్పుడు హైకోర్టు పెట్టబోతున్నామని తీర్మానము ప్రభుత్వము మాముందుకు తీసుకువచ్చినప్పుడు, మాకు యేమాత్రమూ ఆశ్చర్యము కలుగలేదని ప్రప్రథమంగా చెప్పవలసివచ్చింది. కర్నూలులో రాజధాని అన్నప్పుడే Communist party ఆనాడు కర్నూలులో రాజధాని అని, వాల్తేరులో హైకోర్టు అని, రాజకీయ నేరారోపణ చేయుటకు ప్రభుత్వము పూనుకొని వచ్చినపుడు, ఆ ఆరోపణ అసత్యమని చెప్పింది. ఆనాడే మాలో చాలామంది నిలువబడి చెప్పారు. అయితే, జరుగనున్న వాస్తవిక పరిస్థితులనుబట్టి, మనలను కల్లోలపరస్తున్న సమస్యలు ఒకటి కాదుకదా అని చెప్పినంతమాత్రాన్న అది కాదు అనే విషయమును యిప్పుడు మనం తెలుసుకొంటున్నాము. ఆనాడు శ్రీబాగ్ ఒడంబడికను ఒక ఆయుధంగా చేతబట్టి కర్నూలులో రాజధానీ నిర్ణయంచేసిన సందర్భములోనే, నేను చిన్న హెచ్చరిక చేసి యుంటిని. ఆ హెచ్చరిక గూడ యీనాడు యిక్కడ నిజమౌతున్నదే అని నాకు భయం కలుగజేయుచున్నది. కర్నూలు రాజధాని అని పేరు పెట్టి కర్నూలులో Legislature, Governor buildings, Ministers' Offices, Secretariat మాత్రమే వుంచి, మదరాసులో [illegible] అనేక ప్రాంతాలలో పెట్ట నున్నారని,

హైకోర్టును యెవ్వరికీ సంబంధములేని విశాఖ పట్నములో పెట్టబోతున్నారని మేము యిదివరకే చెప్పాము. అది వాస్తవమని, యీనాడు, పరిస్థితులను బట్టి మనం గ్రహించుకో గల్గుచున్నాము. అంతేకాకుండా, వాల్తేరులో High Court పెట్టి నట్లైతే, ఒక Divisional Bench Court మరొక ప్రాంతములో పెట్టవలెననే సూచనను గూడా జాగ్రత్తగా పరిశీలించాము. దురదృష్ట వశాత్తు మన ఆంధ్రదేశమునకు యిప్పుడు ఒక centre కాదుకదా, నాలుగు centres కూడ యేర్పడుతున్నవే అని నా భయం. రాజధానికి సంబంధించిన కార్యాలయములు ఒక ప్రాంతములోను, హైకోర్టు వాల్తేరులోను, హైకోర్టుకు సంబంధించిన Divisional Bench Court మరొక ప్రాంతంలోను యేర్పాటుచేసి, ఆంధ్రదేశము యెంతో సుభిక్షాన్ని పొందుటకు బదులుగా, రేపు యిటువంటి పరిస్థితులను కల్పించే ఆంధ్ర ప్రభుత్వమునకు నా ధన్యవాదముల నర్పించు చున్నాను. ఈనాడు హైకోర్టు రానున్న ప్రాంతాలవారు కూడా గమనించి మీరు చేస్తున్న యేర్పాట్లకు చాల సంతోషిస్తారని నేను పంతులుగారికి విన్నవించు కొంటున్నాను. ఇది వారి రాజకీయ జీవిత కాలములో ఆంధ్రదేశములో కొంత అనైక్యతకు కారణమని స్పష్టమౌతున్నదని, ఆంధ్రదేశము యీనాడు, ఒకటి కాదుకదా, రెండు కాదుకదా, మూడు కాదుకదా, నాలుగు ప్రాంతములుగా చీల్చి విభజించినందులకు ఆంధ్రప్రజానీకము ముమ్ముందు వారిని, వారు నిర్వహిస్తున్న ప్రభుత్వమును, యేదృష్టితో చూడగలరో అని నేను భావిస్తున్నాను.

ఇక పోతే శ్రీబాగ్ ఒడంబడికకు కట్టుబడివుండడము నీతి అని అన్నారు. కమ్యూనిస్టులు శ్రీబాగ్ ఒడంబడికకు కట్టుబడివుండలేదని అంటున్నారు. ఆవిధంగా ప్రాంతీయాభిమానాలను రెచ్చగొడుతున్నారు రాయలసీమలోని కర్నూలులో బ్రహ్మాండమైన ప్రజలెల్లరను చూచి, ఆనాడు ఆప్రజలు కోపపడధము లేదుకదాయని నేనుయిక్కడ చెప్పాను. కారణము నాకు తెలియదు.

ఆనాడు, ఆంధ్రదేశములో జాతీయ ఐక్యత నెలకొల్పబడుతుందని నేను ఒకప్పుడు శ్రీబాగ్ ఒడంబడికకు కట్టుబడాలని, ఆనాడు ఒక

[Sri T. Nagi Reddi] [1st March 1954

ఆయుధమెత్తే యీ ప్రభుత్వాన్ని, యీ నాయకత్వాన్ని నేను మరచిపోగలనా? ఈనాడు ఆర్థికమంత్రిగా వున్నటువంటి శ్రీ విశ్వనాథంగారు మద్రాసులో, కర్నూలు రాజధానిగా జరిగిన నిర్ణయములో వుపన్యాసాలకు సమాధానం చెప్తూ, పెద్దలు నిర్ణయించిన నిర్ణయానికి, ఆనిర్ణయం మీద నీతికి కట్టుబడి వుండటం, రాజకీయంగా మన అందరి కర్తవ్యమని చెప్పారు. అందుచేత, యిష్టమువున్నా, లేకపోయినా, మరొక విధంగా గాక, ఒక కారణంవల్ల యీనాడు కర్నూలు కోరుతున్నా, ఆనీతే కారణమని, ఆనీతికూడా శ్రీబాగ్ ఒడంబడిక వల్ల నేర్చుకొన్న నీతి అని చెప్పారు. మంచిదే ఏదో ఒకదానికి కట్టుబడివుండడము. యేదో వొకనీతికి కట్టుబడి వుండడము నేనుకూడా చాలా అవసరమైన విషయమే. తప్పో, ఒప్పో, మేముకూడా ఒక నీతికి కట్టుబడివున్నాము. ఇక ముందు ఆ నీతికే కట్టుబడివుంటామని ఆశిస్తున్నాను. ఈనాడు శ్రీబాగ్ ఒడంబడిక యేమైనది? శ్రీబాగ్ ఒడంబడిక యెక్కడ? అని నేను ప్రశ్నిస్తున్నాను. కమ్యూనిష్టులు కూడా శ్రీబాగ్ ఒడంబడిక మీద మాట్లాడారు. మేము వొప్పుకోలేక పోయినా మాఅభిప్రాయాలను కలకాలం ప్రజలముందు పెట్టాము. తప్పని ప్రజలు అనుకుంటేమంచిదే. లేకపోతే ప్రజలు దీనికి అవసరమైన విధానమును యేర్పరచి మాకూ, మీకు గూడా తీర్పుచెప్పగలరు. శ్రీబాగ్ ఒడంబడిక అనేపేరుతో ఆనాడు ఆ తీర్మానములను సమర్థించుకొంటూ, యీనాడు మరొకమాట చెప్పే, యీనాయకులు యేలాంటి నీతికి కట్టుబడలేదనీ నేనుచెప్తూ తున్నాను.

(At this stage Sri T. Lakshminarayana Reddi occupied the Chair).

ఎక్కడైతే విశ్వవిద్యాలయం ఉన్నదో, ఆచోటే High Court ను గాని, Capital ను గాని పెట్టడానికి వీలులేదా? మీరు శ్రీబాగ్ ఒడంబడికను ఒక ఆయుధముగాచేసి దానిని గురించి కరాఖండిగామాట్లాడుతూ ఆ శ్రీబాగ్ ఒడంబడిక అనే కత్తినిఝుళిపించి ఆకత్తికి అందరినిబలిచేయాలని ప్రయత్నం చేసినటువంటి ప్రభుత్వం ఇది. ఆ కత్తిపని అయిపోయింది. [illegible] ఖానాలపెట్టారు. ఇప్పుడు మరొక కత్తిపని వచ్చింది. ఈ హైకోర్టు

విషయంలో ఇపుడు ప్రాంతీయ విద్వేషాలను రెచ్చ కొడుతున్నారు. అపుడు ప్రభుత్వం శ్రీబాగ్ ఒడంబడికను కేవలం ప్రాంతీయవిద్వేషాలను రెచ్చగొట్టడానికే ఉపయోగించింది. లేకపోతే ఏదో ఒక కారణంచెప్పి హైకోర్టును విశాఖపట్టణములో పెట్టాలనే తీర్మానమును శ్రీబాగ్ ఒడంబడికకు ప్రతికూలంగా దేనికి తెచ్చారు? శ్రీబాగ్ ఒడంబడికకు విరుద్ధంగా ఈ తీర్మానమును తీసుకురావడం జరిగింది. ఆనాడు శ్రీబాగ్ ఒడంబడిక అవసరందేనికి ? మంత్రివర్గ నిర్మాణానికి! ఈనాడు శ్రీబాగ్ ఒడంబడికను పాతిపెట్టడం అవసరందేనికి ? మంత్రివర్గ సుస్థిరతకు! ఈ విషయం ప్రపంచానికి తెలియదనుకుంటూంది ఈ మంత్రివర్గం. వీరు చేసేపని ప్రపంచానికి తెలుసు. పిల్లి కళ్ళుమూసుకుని పాలు త్రాగుతూ తను చేస్తున్నపని ఇతరులకెవరికీ తెలియదని, ఎవరూ తనను చూడడంలేదని, అనుకుంటుంది. అలాగే ఈ మంత్రివర్గంకూడా ఈ సందర్భంలో వ్యవహరించుతున్నది. ఇదివరలో కర్నూలును రాజధానిగా నిర్ణయంచేసేటపుడు ఈశ్రీబాగ్ ఒడంబడికతప్ప మరొకకారణం ఏమీ దొరకలేదు. అసలు శ్రీబాగ్ఒడంబడికలో ఏమనిఉన్నది? హైకోర్టు, విశ్వ విద్యాలయం, రాజధాని అన్నీ ఒకచోట ఉండకూడదనిఉన్నది. అయితే, హైకోర్టును విశ్వవిద్యాలయంఉన్న విశాఖపట్టణంలో ఏర్పాటు చేయా లని ఎందుకు ప్రతిపాదనను తీసుకువచ్చారు ? ఇది శ్రీబాగ్ ఒడంబడికకు విరుద్ధంకాదా అని నేను అడుగుతున్నాను ఆనాడు అవసరమైన శ్రీబాగ్ ఒడంబడికను ఈనాడు కాలదన్నుతున్నారే! దానికి కారణం ఏమిటి ? ఈ రోజున దీనికి కారణములు ఏమి చెప్తున్నారంటే విశాఖ పట్టణంలోఉన్న బిల్డింగులు ఆంధ్రదేశంలో ఎక్కడా లేవట. శీతోష్ణస్థితి బాగాఉంటుందట. ఈవిధంగా ఈప్రభుత్వం వ్యవహరించడం ప్రపంచా నికి తెలియదనుకుంటున్నారు. ఈవిషయాలన్ని ప్రపంచానికి తెలుసు. ఈవిధంగా వ్యవహరిస్తున్నందుకు వారంతటవారే తీవ్రమైనటువంటి, ప్రమాదకరమైనటువంటి పరిస్థితిని కల్పించు కుంటున్నారని ఒక చిన్న హెచ్చరిక చేయవలసి ఉన్నది. విశాఖపట్టణమునకు హైకోర్టును ఎందుకు మార్చుతున్నారో కారణాలు చెప్పారు. కారణాలకేముందీ ? చల్లని వాతావరణము, మంచియిళ్లు నీటుగా ఉండేరోడ్లు, **Natural scenery**, ప్రక్కని అనుకుని ఉండే సముద్రమూ, కొండలు, ఎంతో **natural grandeur.** ఆసముద్రము మద్రాసులో ఉండే టటువంటి **artificial** సముద్రతీరం కాదు, కొండలలో ఎంతో అందముగా ఉండే

[Sri T. Nagi Reddi] [1st March 1954

సముద్రతీరం ఉన్నచోట హైకోర్టు పెడితే ఎంతబాగుంటుంది? ఎంత బాగుంటుందో ఈ కమ్యూనిస్టులకేం తెలుసు? అసలు వాళ్ళకు Poetry తెలియనే తెలియదు. ఇటువంటి natural grandeur గల సుందర దృశ్యములు కమ్యూనిస్టులు అసలు చూశారా, అని అంటున్నారు. అచ్చట High Court ను ఏర్పాటు చేయటానికి ఈ విధమైనటు వంటి కారణములను చెప్పడం నాయకులకు ఉండవలసిన లక్షణంకాదు. విశాఖపట్టణంలో చల్లగాఉంటే, Araku valley లో యింతకన్నా చాలా చల్లగా ఉంటుందే! అచ్చట ఎందుకు High Court ను ఏర్పాటు చేయకూడదు? ఇక్కడ కర్నూలులో కన్న ఢిల్లీలో చాలా వేడిగా ఉంటుందే అక్కడికి రాజధానిని ఎందుకుమార్చకూడదు? విశాఖపట్నం నిజంగా మంచి శీతోష్ణస్థితి గల ప్రదేశమే అందమైనదే. నేనూ ఒప్పుకుంటాను అక్కడ High Court ను పెట్టేకంటే శీతోష్ణస్థితి బాగుగానున్న ప్రదేశం కనుక అచ్చట ప్రజోపయోగకరమైన పనులను చేయవచ్చునుకదా! చల్లనైనటువంటి శీతోష్ణస్థితి కనుక క్షయఆసుపత్రి శానిటోరియమ్‌లు, మొదలైనవి నెలకొల్పి ఆప్రదేశాన్ని సద్వినియోగ పర్చవచ్చునుకదా! ఇ హైకోర్టును అక్కడ పెట్టినట్లైతే రాష్ట్రంలోని అందరి ప్రజలకు చాలాదూరంగాఉంటుంది. అదిప్రజలకు ఏమాత్రం సౌకర్యంగా అందుబాటులోఉండదు. అసలు శ్రీబాగ్ ఒడంబడికను కరాఖండిగా అనుసరించుచున్నామని చెప్తూ అప్పుడు కర్నూలును తాత్కాలిక రాజధానిగా నిర్ణయించామన్నారు. అసలు శ్రీబాగ్ ఒడంబడికలో ఏముంది? రాజధాని, హైకోర్టు, విశ్వవిద్యాలయం ఒకచోట ఉండకూడదని, అయితే యిప్పుడు విశ్వవిద్యాలయం ఉన్నచోట విశాఖపట్టణంలో హైకోర్టును పెట్టాలనే ప్రతిపాదనను ఎందుకు తీసుకురావలసివచ్చింది? ఇపుడు ఆ శ్రీబాగ్ ఒడంబడిక ఏమైంది! ఆనాడు తాత్కాలికరాజధాని నిర్ణయం జరిగే సందర్భంలో శ్రీబాగ్ ఒడంబడికకు కాలదోషం పట్టింది. అదిచెల్లనేరదు. దానిని పూర్వపు పెద్దలెవరో నిర్ణయించారు, అందుచేత దాని ప్రకారం రాజధాని నిర్ణయం జరగడానికి వీలులేదు, అని వ్యతిరేకించిన కమ్యూనిస్టులు ఈనాడు ఎందుకు శ్రీబాగ్ ఒడంబడికనుగురించి మాట్లాడుతున్నారు అంటారేమో, మేము ఏమిమాట్లాడినా మీరు చేసే దెలాగైనా చేస్తున్నారు, మేము చెప్పింది పాటించకుండాను. హైకోర్టును [illegible] లో కనుక పెట్టినట్లైతే రాష్ట్రానికి మధ్యనుండి ఆటు విశాఖ [illegible] ఇటు రాయలసీమ ప్రజలకు అందుబాటులో

ఉంటుంది. తరువాత ఈ హైకోర్టును కర్నూలుకు మార్చి, రాజధానిని గుంటూరుకు మార్చాలిక చాలా దగ్గరగా ఉంటుంది మార్చడానికి చాలా సులభంగా కూడా ఉంటుంది. విశాఖపట్నంలో హైకోర్టు తాత్కాలికముగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను తీసుకు వచ్చారు. గుంటూరులో ఏర్పాటుచేస్తే అందరి ప్రజలకు సౌకర్యముకదా, దేశంలో మధ్యన ఉన్నదికదా, ఎందుకు గుంటూరులో ఏర్పాటు చేయకూడదు? విశాఖపట్టణంలో తగువైన భవనాలున్నాయి అన్నారు. గుంటూరులో మాత్రం తగిన భవనాలులేవా? గుంటూరులో భవనములు కట్టుటకు అచ్చట స్థలములు చాలా ఎక్కువధర కల్గియున్నాయంటున్నారు. అనంతపురం జిల్లాలో మాతిరిమెల గ్రామంలో బంజరు భూములు ఎకరం ఒకటికి 100 రూపాయలకు ఇంకా తక్కువకుకూడా వస్తాయే! అచ్చట భూములను చౌకగాకొని ఆ ప్రాంతంలోనే భవనముల నిర్మించి అచ్చట ఎందుకు ఏర్పాటు చేయకూడదు? అచ్చట ఏర్పాటు చేయవచ్చునే!

వీరు విశాఖపట్టణములో తాత్కాలింగా హైకోర్టును ఏర్పాటు చేయాలని అంటారని కర్నూలు తాత్కాలిక రాజధానిగా నిర్ణయింపబడిననాడే మాకు తెలుసును. కర్నూలులో రాజధాని తాత్కాలికం. విశాఖపట్టణంలో రాజధాని తాత్కాలికం అంటున్నారు. ప్రతీది తాత్కాలికమే, ఈ ప్రభుత్వమే తాత్కాలిక ప్రభుత్వం. మనం తాత్కాలిక రాజధానిని కర్నూలులో ఏర్పాటుచేసుకున్నాము అంటే హైదరాబాద్ కు వెడుతున్న మనబండి అక్కడికివెళ్లి కందనూలు వెసుకుంటుందన్న మాట, అది మనవిశాలాంధ్ర ప్రయాణమునకు ఒక మజిలీ మాత్రమే, అన్నారు. విశాలాంధ్ర వస్తే హైదరాబాద్ రాజధాని కాకతప్పదట. హైదరాబాద్ రాజధాని అయిన తరువాత కర్నూలునుంచి రాజధానిని అచటికి మార్చడానికి హైదరాబాద్ దగ్గరగా ఉన్నందువల్ల సులభంగా ఉంటుందని అన్నారు. ఇపుడు విశాఖపట్టణంలో హైకోర్టు తాత్కాలికంగా ఏర్పాటుచేసి తరువాత ఆ హైకోర్టును కర్నూలుకు మార్చి రాజధానిని శాశ్వతంగా విశాఖపట్టణమునకు మార్చు దామనే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి ఉన్నట్లు స్పష్టమవుతోంది. ఒకవేళ అలామార్చవలసి వస్తే ఎంతడబ్బు అనవసరంగా ఖర్చవుతుంది? లక్ష్మణదాసుగారు ఒక రికార్డులను మాత్రమే యిక్కడ నుంచిఅక్కడకి, అక్కడనుండి ఇక్కడికి మారుస్తాంకావి. యింకేంమారదు, అవి విమానాలమీద తీసుకుపోతాము

[Sri T. Nagi Reddi] [1st March 1954

అన్నారు ఇప్పుడు మాత్రంవిశాఖపట్టణం తాత్కాలిక హైకోర్టు అంటున్నారు. ముందు తాత్కాలికం అన్నా ఒకసారి అచ్చట High Courtను పెట్టడం అయిన తరువాత, ఇంక అచటనుంచి హైకోర్టును తీసివేయడంజరగదు. అపుడువిశాలాంధ్ర కనుక 3 సంవత్సరములలోపల రాకపోయి, హైదరాబాద్ విశాలాంధ్ర కాకపోతే, అపుడు విశాఖపట్టణం శాశ్వత రాజధాని అవాలనే ప్రతి పాదనను ఇదివరలో ఈ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. అందుచేత కర్నూలును విశాలాంధ్ర ఏర్పడేవరకు తాత్కాలికరాజధానిగా ఉంచాలిఅన్నారు. విశాలాంధ్రఏర్పడితేకర్నూలునుంచిశులభంగాHyderabadకురాజధానినితరలించవచ్చును.కర్నూలు Hyderabad కు చాలా దగ్గరగా ఉన్నది. Hyderabad కు ఎంత దగ్గరలో ఉంటే అంతమంచిది అన్నారు. మనం విశాలాంధ్రను కోరుతున్నాం! మనకు ఇప్పట్లో విశాలాంధ్ర రాదు. అందువల్ల విశాఖపట్టణంలోHigh Courtఉండిపోతుంది.తదితరప్రభుత్వఆఫీసులుగుంటూరు విజయవాడ ప్రాంతానికి మారితే ఇక కర్నూలులో నామమాత్రంగా ఒక రాజధాని ఉంటుంది. అటువంటి రాజధాని ఉండడంవల్ల ఈ ప్రాంతంవారికి ఏమాత్రం ప్రయోజనం ఉండదు. కర్నూలు తాత్కాలిక రాజధాని అనేది రాయలసీమ ప్రజలను మభ్యపెట్టటానికి, ప్రాంతీయ విభేదాలు కల్పించడానికిమాత్రమే ఉపయోగపడింద. దీనిమూలమున రాష్ట్రంలో ప్రజలు చీలికలై పోయారు. High Court ను కనుక గుంటూరులో పెడితే అందరికి అందుబాటులో ఉంటుంది. అచటనుంచి High Court ను కర్నూలుకుమార్చి, రాజధానినిశాశ్వతంగాగుంటూరు విజయవాడ ప్రాంతమునకు చాలా శులభంగా మార్చడానికి వీలుంటుంది. ఇందాక నాగభూషణంగారు మాట్లాడుతూ కమ్యూనిష్టులకు ఒక విధమైన stand ఒక నియమమనేది లేదు, వాళ్ళమాట నిలకడేలేదు, అన్నారు. మాకమ్యూనిష్టుపార్టీ రాజధాని విషయమై మొదటనుంచి గుంటూరు విజయవాడ ప్రాంతమే ఆంధ్రరాష్ట్ర శాశ్వత రాజధాని అనే నిర్ణయంతోనే ఉన్నది. ఆమాట పైనే యింకానిలబడి ఉన్నదనినేను స్పష్టంగా చెప్పుచున్నాను. 1955 వరకూ కర్నూలు తాత్కాలిక రాజధాని తరువాత విశాఖపట్టణం శాశ్వత రాజధాని అనిప్రభుత్వం వారొక ప్రతిపాదనను క్రిందటి సమావేశములో తీసుకువచ్చారు. అంటే కర్నూ[illegible] వరకూ తాత్కాలిక రాజధానే అన్నమాట. 1955 లో [illegible] కూడా మేము రాజధాని గుంటూరు

విజయవాడల మధ్యనే పెట్టాలి, కర్నూలులో హైకోర్టు ఉండాలి, అంటాము. కర్నూలులో ఎందుకు హైకోర్టును పెట్టాలంటున్నాము? ఎందుచేతనంటే ఇప్పటికి చాలా డబ్బు ఖర్చుపెట్టి ఇక్కడ చాలా భవనములు, ఇళ్ళు కట్టారు. హైకోర్టు కనుక ఇక్కడ పెడితే, ఖర్చు పెట్టిన డబ్బు సద్వినియోగం అవుతుంది. హైకోర్టు విశాఖపట్టణంలో పెడితే, తరువాత రాజధాని గుంటూరు ప్రాంతములోనికివస్తే కర్నూలులో హైకోర్టు ఉండదు, రాజధాని ఉండదు. ఇచ్చట కర్నూలులో చాలా వరకు డబ్బు ఖర్చుపెట్టబడింది, చాలా భవనములు కట్టబడుతున్నాయి. ఈ ఖర్చు పెట్టినడబ్బు అనవసరంకాకుండా ఇక్కడ హైకోర్టు పెట్టినట్లైతే బాగుంటుందని మాత్రమే మేము అంటున్నాము. మా కమ్యూనిష్టుపార్టీ stand ఎపుడూ ఒకటేనని, మాకు principles అనేవి వున్నాయని గుర్తించాలని నాగభూషణం గారిని కోరుతున్నాను. కర్నూలు నుంచి రాజధాని గుంటూరు ప్రాంతమునకు మార్చిన తరువాత కర్నూలులో హైకోర్టును పెట్టకపోతే ఇక్కడ ఖర్చుచేసిన డబ్బు, కట్టిన భవనములు పనికిరాకుండా అనవసరమై పోగలవని, అందుచేత మేము కర్నూలులో హైకోర్టును ఏర్పాటు చేయాలని అంటున్నాము.

ఈ హెచ్చరికను అయినా మేము చెప్పినట్లువారు పాటించక పోతే వాస్తవికతను ఎదుర్కోవలసి వచ్చినప్పుడు మీరు దుఃఖపడితే లాభం లేదు. అయ్యో, ఇక్కడ రాజధాని, తరువాత హై కోర్టు విశాఖపట్నం అన్నారు. 1955 లో తిరిగి తాత్కాలిక రాజధాని విషయం చర్చకు వచ్చినప్పుడు ఆనాడు జరిగిపోయిన ప్రమాదాన్ని, ఈ నాడు నేను చెప్పే మాటలను జ్ఞాపకం ఉంచుకోమని ఈ నాడు అధికారంలో ఉన్నటువంటి వారికి నేను హెచ్చరిక చేస్తున్నాను. పంతులుగారు తీర్మానం ప్రవేశ పెడుతూ ఒక కారణంకూడా చెప్పలేదు. కారణాలు లేవు పాపం. ఆ నాడు పంతులుగారు మద్రాసులో ఒకమాట చెప్పారు. ఆ మాటకు విరుద్ధంగా ఇప్పుడు చేస్తున్నారు. వారు చెప్పిన మాటను తప్పారు కాబట్టి దానికి సమాధానం ఏమి చెప్పగలరు?

"Visakhapatnam is no doubt an ideal place to some. It is not an ideal place to me. Because some buildings and houses are available in Visakhapatnam, it is said that we should go there. We have gone to Visakhapatnam taking the Andhra University. The country has suffered since

[Sri T. Nagi Reddi] [1st March 1954

then on account of the distance of the Andhra University. This time we have gone to the other extreme".

Now again we are going to the other extreme.

ఆనాడు ఆంధ్రా యూనివర్సిటీ పెట్టి ఆంధ్రదేశానికి ద్రోహం చేశాం అని చెప్పారు. అందుచేతనే శ్రీ బాగ్ పాక్టు ప్రకారం రాజధాని ఇక్కడ పెట్టుతున్నాం అని చెప్పారు. ఆనాడు శ్రీ బాగ్ ఒడంబడికను భగ్నపరిస్తే తిరిగి High Court వాల్తేరుకు పోతున్నది. ఒక ప్రాంతానికి అది చాలా దూరంలోనే ఉంది. అక్కడ ఒకటి పెట్టాం కాబట్టి ఇక్కడ ఒకటి పెడతాం, ఇక్కడ ఒకటి పెట్టాం కాబట్టి 3 వది ఇంకో చోట పెడతాం. మూడు మూడుచోట్లపెట్టాం. కాబట్టి ఇంకోటి ఎక్కడ పెట్టాలి అంటే ఏదిచేసినా ఇదే ఆలోచనతో చేయడమన్నమాట. ఏది ఆలోచించినా ఆంధ్రదేశంలోని ఒక ప్రాంతానికి 600 మైళ్ళలోను ఇంకొ ప్రాంతానికి 600 మైళ్ళలోను ఉండాలనేగాని, ఆంధ్రదేశంలోని అన్నిప్రాంతాలకు 300 మైళ్ళలో పెట్టాలని వారు అనుకోవడంలేదు. ఈవిషయం మొన్న move చేసిన తీర్మానంవల్ల తెలుస్తున్నది. పంతులు గారు ఈ తీర్మానం ప్రవేశపెట్టడానికి ఒక్క కారణమైనా చూపించడానికి వీలు లేకపోయింది ఆ తీర్మానం ఉన్నది ఉన్నట్టుగా చదివి వినిపించి వారు కూర్చున్నారు. వారు తెచ్చిన తీర్మానం ఆంధ్రదేశంలో ఎక్కడికి దారి తీస్తుందో నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ముందు ముందు వారికే జ్ఞాపకానికి వస్తుందని చెపుతున్నాను. ఇంక ఎస్. నారాయణప్ప గారు ఒక మాట అన్నారు. ప్రథమంలో నాగిరెడ్డిగారు హైకోర్టు అనంతపురంలో ఉండాలని చెప్పారుకదా అని. ఈనాటికి కూడా నాఅభిప్రాయం తీస్కుంటే High Court రాజధాని ఒక్కచోటనే ఉండాలి అని నేను చాలాసార్లు పత్రికల్లో చెప్పాను. కాని కొన్ని చారిత్రక కారణాలవల్ల ఆంధ్రదేశంలో రెండూ ఒక చోట పెట్టడానికి వీలులేని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆఏర్పడిన కారణాలవల్ల రెండింటికి రెండు ప్రాంతాలను ఎన్నుకోవలసి వచ్చింది. రాజధానిని విజయవాడలో గాని, గుంటూరులో గాని పెట్టాలని High Court ను అందరిచేత అంగీకరించబడిన అనంతపురంలో పెట్టమని ప్రత్యేకంగా అనంతపురం నేనుసూచించడానికి [illegible] కారణాలున్నాయి. అనంతపురంలో ఒక మీటింగ్ పెట్టి High Court అక్కడ పెట్టాలని ప్రజలు ఒత్తిడి చేసినా

నేను ఒప్పుకోలేదు. విజయవాడలో రాజధాని రావాలనే తీర్మానం చేయిం చానుకూడా. తరువాత జరిగిన సంగతులు ఏమిటి? ప్రతిపత్రికలోను, ప్రతివ్యక్తి కమ్యూనిస్టేతరులందరుకూడా అనంతపురంలో High Court పెట్టాలని చెప్పారు. అందరూ చెప్పిన పరిస్థితులను గమనించిన తరువాతనే కమ్యూనిస్టుపార్టీ అనంతపురంలో High Court పెట్టాలని చెప్పింది. అంతకుముందు థార్ కమిటీ ఇచ్చిన తీర్పువల్ల ఆంధ్రపత్రికల్లో పడు తున్న సూచనలకు అనుగుణంగా ఆనాడు చెప్పాం. కాని దేశంమీద మీరు కల్పించిన మార్పులవల్ల దాదాపు కోటిరూపాయలు ఇక్కడ ఖర్చుపెడుతున్నాం. ఇక్కడనుంచి Capital ను ఎక్కడికైనా మారిస్తే మరో కోటిరూపాయలు ఖర్చుపెట్టాలని చెప్పితే విన్నారా? అలాంటి కమ్యూనిస్టుపార్టీ చెప్పిన మాటలను నెగ్గించుకోడానికి చేస్తున్న ప్రయ త్నం కాబట్టి - అక్కడ పెట్టించుకోడానికికాదు మేము చేసే ప్రయత్నం - ఈ ఖర్చుకు అనుగుణంగా High Court ను ఇక్కడ పెట్టాలన్నాం. Temporary buildings కాదుగదా, Permanent buildings కూడా కట్టమని చెప్పాం. హాంపీనగరం కాదుకదా నిజమైన, వాస్తవికమైన ప్రజానగరాన్ని నిర్మించమని చెప్పాం. తాత్కాలిక ప్రభుత్వాలు తాత్కాలిక నిర్ణయాలుతప్ప వేరొకటి చేస్తారా? ఈ తాత్కాలిక నిర్ణయంద్వారా ఆంధ్ర దేశాన్ని, భిన్నాభిన్నం చేస్తున్నారు. ఈనిర్ణయాలు సరైనవని ఆంధ్రదేశంలో వున్న ప్రజలు అనుకోడం కూడా చాల కష్టం. ఈ నిర్ణయాల ద్వారా ప్రాంతీయ విభే దాలను పెంచడం మీవంతు. ప్రాంతీయ విభేదాలను ప్రజల్లో పేరు కోకుండా చూడ్డం మా బాధ్యత. అలా జరగడంకోసం మీరుచేస్తున్నారా? కార్యక్రమాన్ని, ప్రతిఘటించడం మావంతు అందుకోసం కట్టుదిట్టంగా ఉండవలసి వస్తున్నది. నాగభూషణంగారు కమ్యూనిస్టులు ఎక్కువగా ఆ ప్రాంతంలో ఎన్నుకోబడ్డారు కాబట్టి గుంటూరు విజయవాడల్లో High Court పెట్టాలని ప్రయత్నిస్తున్నారని, కమ్యూనిస్టులకు చాలా ఇష్టంగాఉంది కాబట్టి మేము దీన్ని తీసుకొచ్చాం అని చెప్పడానికి చేస్తున్నట్లు చెప్పారు. "It is nothing but the fact that a large number of members of the Communist Party are returned from that sector and hence they have started mud-slinging" వారు చెప్పినది వ్రాసుకొని చదివాను. ఈ నాడేకాదు. మద్రాసు ఆంధ్రదేశానికి చెందిందని చెప్పినప్పుడే ఆనాడు కమ్యూనిస్టు

[Sri T. Nagi Reddi] [1st March 1954

పార్టీ చిన్నదైనప్పటికి, ఆంధ్రదేశానికి నిజమైనటువంటి, సక్రమమైనటువంటి రాజధాని విజయవాడ ప్రాంతములో అని చెప్పింది. ఆనాడు కమ్యూనిస్టులు చాలా తక్కువ. భూతద్దాలు పెట్టి వెతికినా కనపడని మేము జాతి ఐక్యతను పెంచడానికి వీలైన ప్రదేశం ఏదిరా అని వెతికి న్యాయంగా సక్రమంగా మనకు ఒక ప్రదేశం కనిపిస్తుండగా కాదని మేము చెప్పడం ఏలాగా ? మేము చెప్పినందువల్ల దాన్ని ఏర్పాటు చేసుకోడం మంచిదికాదు, కమ్యూనిస్టుపార్టీకి జాతీయత ఎక్కడిది అని చెపుతారు నాగభూషణంగారు. అయితే కమ్యూనిస్టులు ఎప్పుడూ పార్టీ పెంపుదలకే మాట్లాడుతారుగాని వారికి జాతీయత ఎక్కడిది ? పాపం నాగభూషణంగారికి జాతీయతా దృక్పథం తప్పితే పార్టీ అభివృద్ధి వారికి అవసరంకాదు. జాతీయతతప్ప, పార్టీ చిన్నా భిన్నం అయినా ఫరవాలేదు. అది చిన్నా భిన్నం కాక తప్పదు. చిన్నా భిన్నం అవుతున్నది. కారణం ?

ఒకరూళ్ళకర్ర పెట్టి discipline ను maintain చెయ్యాలంటే కష్టం. ఏపార్టీగాని దానిఐకమత్యాన్ని నిర్మాణాన్ని నిలుపు కోవడమనేది ఆపార్టీ తాను తీసుకొనే నిర్ణయాలు సక్రమమైనవైతేనే తప్పవీలుండదు. దానికొక సక్రమమైన ఆచరణ కూడా వుండాలి. మేము తీసుకున్న నిర్ణయం ఈ నాటిదికాదు. ఇప్పటికి 15 సంవత్సరాల క్రితమే తీసుకున్నాము. ఆ నిర్ణయం ఆంధ్ర దేశానికి సక్రమమైన నిర్ణయమని ఆలోచించి మరీచేశాము. దానిని అవతలి, వైపు మిత్రులు అంగీకరించక పోవచ్చు. వారంగీకరించినా అంగీకరించకపోయినా . మేము చేస్తున్న సూచనలోవున్న నిజాయితీగాని ఇందులోవున్న సక్రమమైన పంథాని ఆలోచించ గల శక్తి గల్గిన ప్రతి ఒక్కరు నంగీకరించక తప్పదు. అన్నివిషయాలూ ఆలోచించిన మీరు యీ నాటికైనా అసలు విషయాలను బయట పెట్టరెందుకు ? ఇప్పటికీ మిగిలివున్న సమస్యలు చాలా వున్నాయి. Divisional Bench గురించి ఒకరుచెప్పారు దానికి మీసమాధానంలేదే! మద్రాసులోవున్న ఆఫీసులను గురించి మీ సమాధానంఏదీ ? కారణం, ఎప్పుడెప్పుడు రాజకీయంగా ప్రభుత్వానికి కష్టకాలం ఏర్పడుతుందో అప్పుడు వీటి నుపయోగించుకో [illegible] రాచబాటగా వుంచారు. కష్టము వచ్చినప్పుడు ఉపయోగించు [illegible] ఒక ఎర. అవతలి వైపువారిని ఈఎరచూపి మీవూళ్లో [illegible] పెడతాము, మీవూళ్లో ఇంకొక ఆఫీసు పెడతామని

ఆవిధంగా కొంతమందిని తమవైపుకు త్రిప్పకో జూస్తున్నారు. మీకు హైకోర్టు యిస్తాము కాబట్టి కర్నూలుకు వోటివ్వండి అనడం పాపం బేరం కాదు. అదిబేరం అనడం చాలాతప్పు. 'ఇదిబేరం' అనడంలో కమ్యూనిస్టుల ఉద్దేశ్యం ఏమిటి? అని గౌ॥ విశ్వనాథం గారు అన్నారు. ఇవి బేరాలుకాదు రాజకీయాలు - అంతేకాదు అధికార పంపకాలు. దీనిలోఎక్కడ ఎవరికి ఏదివుండాలనేదే నిర్ణయం. ఈనిర్ణయాలు ఈపద్ధతులు అవలంబించడం ఎప్పటికైనా ప్రమాదకరమే. దీనివల్ల మీలో ఐకమత్యం ఏర్పడదు. ఒక వేళయేర్పడినా అదిచాలా కాలం నిలబడదు. దినదిన గండంగావున్న పరిస్థితిమాత్రే ఏమిటా దిక్కు అనుకునే ఈనాటి ప్రమాదకరమైన పరిస్థితులు కల్పించుచున్నారు. ఈవిధమైన పద్ధతులు ఈనాడు మీరుచేసే ప్రయత్నాలు ఆంధ్రదేశ విచ్ఛిన్నానికి దారి తీస్తున్నవని చెప్పక తప్పదు. రాయలసీమ సభ్యులకొక హెచ్చరిక చేస్తున్నాను. కొండారెడ్డి బురుజుకు ఒక బోర్డుతప్ప మరేమీ ఇక్కడ ఉండదు. ఈ సంగతి మేము ఆనాడే చెప్పాము. కొండారెడ్డి బురుజుకు ఒకబోర్డు పెట్టి High Court ను వాల్తేరులో పెట్టడానికి నిర్ణయించు కున్నారంటే, కాదు, కాదు అన్నారు. శ్రీ బాగ్ ఒడంబడికకు కట్టుబడే వాల్తేరు రాజధాని అన్న తీర్మానానికి వోటుచేసిన శ్రీ చల్లా సుబ్బారాయుడుగారికి నా మనవి- ఎవరైనా ఒక ఖచ్చితమైన నిర్ణయానికి కట్టుబడి వుండాలి. శ్రీ బాగు ఒడంబడికకు ఏనాడో తిలోదకాలు వదిలారు. ఇది రాయలసీమకే ప్రమాదకరము. రాజధాని పేరుతో ఇక్కడికి వచ్చినవి ఒక్క Secretariat మాత్రమే. మిగతా ఆఫీసులు ఇక్కడికి రావు. ఈనాడు మరొకచోటికి పోయే High Court అక్కడే వుండి పోతుంది. ఇక్కడవున్న ఆఫీసులు గాక మిగిలినవి ఇక్కడకు రావడం అసంభవము. కాబట్టి రోడ్డుమీద పాలు వొలకబోసుకున్న తర్వాత ఎత్తుకోవడం మంచిదికాదు. అసలు వొలకబోసుకోకుండా వుండడం మంచిది. రాయలసీమ మిత్రులకు తిరిగి ఒకసారి ఈవిషయాన్ని గురించి విజ్ఞప్తి చేస్తూ మీరు చెప్పినమాటలమీద కట్టుబడి ఈతాత్కాలికమైన ప్రభుత్వంచేత తాత్కాలిక రాజధాని నిర్ణయం తర్వాత తాత్కాలిక High Court పేరిట ఏర్పరుచుకున్న తాత్కాలిక నిర్ణయానికి వోటుచేసి రాయలసీమకు ఘోరమైన విపత్తును కలుగజేయవద్దని. కోరుతున్నాను.

(At this stage the Speaker resumed the Chair)

Sri G. Nagabhushanam :—Sir, on a point of personal explanation. According to the Stalin Constitution, the ownership of property is vested in the State. That being so, I want to know from the Leader of the Communist Party why he is so much perturbed about the location of the High Court.

Sri T. Nagi Reddi :—My hon. friend, who is an adept in international constitution, thinks that Stalin Constitution is capable of functioning anywhere in the world. Let him not be under that delusion. So far as India is concerned, that Constitution will not function. Our constitition will function according to the intersts of the Andhra State and the Andhra community.

Sri Challa Subbarayudu:—మిత్రుడు నాగిరెడ్డిగారు శ్రీ బాగ్ ఒడంబడికను గురించి మాట్లాడారు. వారికి నేను మనవిచేసేదేమంటే ఇప్పటికైనా వారు శ్రీబాగ్ ఒడంబడికను తు. చ. తప్పకుండా అమలుపర్చడానికి సిద్ధముగా వున్నామని హామీయిస్తే ప్రభుత్వం తరఫున కూడా వారికి ఒప్పిస్తాము. కాబట్టి రాజధానిని గురించి హైకోర్టును గురించి శాశ్వతమైన పరిష్కారాన్ని చేసుకోడానికి అవకాశాలున్నాయి. శ్రీ సుబ్బరామరాజు, సుబ్రహ్మణేశ్వరరావు గారలు చెప్పినట్లుగా ప్రతిపక్షమువారు కూడా చేస్తేనేను తప్పకుండా గుంటూరుకే వోటుచేస్తాను. ధానిని రేపు ప్రొద్దునే అమలుపరచడానికి నా శక్తివంచిన లేకుండా ప్రయత్నం చేస్తాను.

The Hon. Sri T. Prakasam :— ఈ తీర్మానం గురించి చర్చ అంతాపూర్తి చేయించారు మీరు. నాకు చాలా సంతోషం. చర్చ పూర్తికాకుండా ఎవరిని ఒక్కరిని మాట్లాడకుండాచేసి ఏథోవిధంగా ఈ తీర్మానాన్ని వోటుకు పెట్టారనే నింద యిదివరకు వుండేవాటికి తోడుగా కలుగకుండా వుండేటట్లు చేసినందుకు మీకు నా అభివందనములు ఇస్తున్నాను. తీర్మానాన్ని ప్రవేశపెట్టిన వాణ్ణినేను. తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పుడు High Court విశాఖపట్టణానికి పోవాలి అని తీర్మానంలో వ్రాసి సభ్యులందరిని యోచన చేయవలసినదని కోరినవుడు నేనుకారణాలు చెప్పలేదు అన్నారు. ఏకారణాలు చెప్పగలను నేను? మనం ఒక [illegible]ండమైన ప్రయత్నంలో వున్నాము. ఒకలాయరు కంటె ఎక్కు[illegible]గారు ఒక case తీసుకుని మొదటి పాదంలో ఇది. రెండ

వది ఇది, మూడవది ఇది, నాలుగవది ఇది అని చెప్పినారు. చర్చించి ఖండించి అందరికి బోధించడానికి ఇక్కడ వున్నపుడు నేను ఏమి చెప్ప గలను ? నేను ఇదివరకే చెప్పాను: చిట్టచివరకు వాళ్ళు చెప్పిన ప్రకారం యివతలవాళ్లు ఒప్పుకుంటేవాళ్లు సమ్మతించవలసిందే కాని మరొకటికాదు. నిన్నకాక మొన్న బంజరభూముల విషయముపై వారితాలూకు మెంబరు పెడితే చర్చ జరిగిన తరువాత ఇదివరకు ఏమిజరుగుచున్నా తగాదాలేని విషయం కదాఅని సంజీవరెడ్డి అన్నాడు. దానిని నేను బలపరుస్తూ అందరినీకోరాను: అందరమూ ఒప్పుకొన్న విషయంలో ఇంకమీద చర్చ రావలసిన అవసరంలేదని, అందరమూ ఒప్పుకున్న బంజరుభూముల విషయంలో ఏర్పాట్లుచేసుకుందాము, ఏవిధమైన వివాదంలేని బంజరుభూములను దేశంలో ఏఆధారం లేని ప్రజలకు పంచాలనే సిద్ధాంతం మొదటి నుంచి మేము ఒప్పుకునే పనిచేస్తున్నాము. దానిగురించి తగాదా ఉండనక్కరలేదని చెప్పాను- తమరు వున్నారో, లేరో సీటులో కూర్చుని. మేము బంజరు భూముల విషయమై ఈమో స్తరుగా చేద్దామనుకొన్నాము. మీ మెంబరు తెచ్చిన తీర్మానం కారణంగానే మేము ఒప్పుకోడం లేదని తెలియడంకోసం చెబుతాను మొన్న కలెక్టర్ల సభలో సీనియరు బోర్డుమెంబరు ఉన్నిథాన్ అనే ఆయనతో చెప్పాము. మీరుఅంతా చెప్పే వాదనచూస్తే బంజరుభూములకు మోక్షంకలిగేమార్గం కనిపించడం లేదు. మేముఅంతా ఒకమార్గానికివచ్చి చెబుతున్నాము. ప్రతిజిల్లాకు ఒకకలెక్టరు వుంటున్నాడు కదా- ఈ తీర్మానం ప్రకారం ఏవిధమైన ఆటంకం లేకుండావుండే భూమిని బీదవారికి పరిష్కారం అయేట్లా చేయమని చెప్పాము.

Sri T. Nagi Reddi :—రాజకీయ బాధితులకు కూడా భూములు ఇవ్వాలి అని ఆంధ్ర కాంగ్రెసు కమిటీవారు తీర్మానం పాస్ చేసినారు. ఇది ఎంత విరుద్ధంగా వుందో చూడండి.

The Hon. Sri T. Prakasam :—నాకు అర్థంకాలేదు. తెలియని వాణ్ణి నేను. కొంచెం explain చేసి చెప్పండి.

Sri T. Nagi Reddi :—వాళ్ళుచేసిన తీర్మానం- రాజగోపాలాచారిగారు ఇచ్చిన G. O. ల నన్నింటిని రద్దుచేసి ఇంతకు ముందు కాంగ్రెసు ప్రభుత్వం రాజకీయ బాధితుల పేరుతో భూములను స్వాధీనం చేసుకునేట్లా తీర్మానం చేయాలి అని వున్నది. ఇది నిన్న మొన్న చేసిన

తీర్మానమే. కర్నూలులోనే చేసారు. పత్రికల్లోకూడా a, b, c, d అని క్లాజువారీగా వచ్చింది. మీకు తరువాత పంపిస్తాను.

Sri C. V. K. Rao:—మనం High Court లో వున్నాము. బంజరు భూముల్లో కాదు.

The Hon. Sri T. Prakasam:—High Court లోనే వున్నామండి. ఆ High Court విషయమే పరిష్కారం చేసుకోబోతున్నాము. High Court లో వున్నాము; బంజరు భూముల్లో కాదు అన్నారు. ఆ విషయం చూపించడానికే ఈ subject మాట్లాడుతున్నాను. వారి తీర్మానం రాకపూర్వమే మేము బంజరు భూముల విషయంలో చేసినది చెబితే కొంచెము నిదానిస్తారు అనుకున్నాను. వారు ఏమి చేసినా నిదానించడం అనే ప్రశ్న ఏమీలేదు. మేము ఏదైనా చేస్తాము అంటే వెంటనే గవర్నమెంటు వారు చేసినది కాదు, మేమే గవర్నమెంటు చేత బలవంతం చేసి చేయించాము అనిచెప్పేవారు నాగిరెడ్డి, వారిపార్టీ.

Sri T. Nagi Reddi:—అది వాస్తవమే.

The Hon. Sri T. Prakasam:—అది వాస్తవమే అంటున్నాడు కూడా. బోర్డు మెంబర్లతో కలుసుకున్న తరువాత ఆతీర్మానానికి ఒప్పుకున్న తరువాత - వారికి 'విశాలాంధ్ర' అని ఒక పత్రికవుంది-నాగేశ్వరరావుగారి మూలంగా బంజరు భూముల తీర్మానం ప్యాసు అయినది అని ప్రచారంచేసేపార్టీ ఇది. ఆపార్టీ నాయకుడు నాగిరెడ్డి, కోప్పడకండి - రికార్డు తప్పిమాట్లాడడంలేదు. ఇపుడు నాగిరెడ్డి 'రాజకీయ బాధితులకు భూములు ఇవ్వవలసిందని తీర్మానం చేసారు' అన్నారు. Opposition leader, మంచిమాట చెప్పారు- ఆసంగతి చెప్పడమే ఒక నేరమైనట్లు. రాజకీయబాధితులకు భూమి ఇవ్వవలసింది అని కాంగ్రెసుపార్టీ వారో మరొకపార్టీవారో తీర్మానంచేస్తే అది ఒకనేరమైనట్లు. ఎవడు రాజకీయ బాధితుడు ? ఎప్పుడు వచ్చాడు ఈ ప్రపంచంలోకి ?

ఈరోజున యీ రాజకీయ బాధితుల సంగతి తీసుకువచ్చి చెప్పారు కనుక జవాబు చెబుతున్నాను. రాజకీయ బాధితులు ఎవరూ అన్నసంగతి నాగిరెడ్డిగారూ వారిపార్టీవారూ గమనించాలి. రాజకీయ [illegible] ఎవరంటే యీ దేశస్వాతంత్ర్యంకోసం పోరాటం వచ్చినప్పుడు [illegible] జరిగినప్పుడు అందులో, ఆఖరున Do or die చాప్టు

బ్రతుకుల సందర్భం ఏర్పడినప్పుడు గాంధీగారు పిలుపు నిచ్చారు-మీరెవరు బ్రతికియున్నారా ? చచ్చారా? బ్రతికివుంటే యీ ఇంగ్లీషువారి తోటి యుద్ధంకు ఈ ప్రకారంగా మీరందరూ రావాలని చెప్పి కోరారు. కోరితే వచ్చారు. పెద్దమహాఘోర యుద్ధం Independence war జరిగింది. అప్పటికీ నారెడ్డిగారు పుట్టివుండ రేమో. ఈసమస్యవచ్చి నప్పుడు రాజకీయ బాధితులుగా ఏర్పడినవారు, ఏర్పడనివారు, యావన్మంది కూడా ఆ యుద్ధభూమిలోదిగి ప్రాణాలు అర్పించి శరీరాలను అర్పించి పోరాటాలు చేయబోతే రక్త ప్రవాహంఅయిపోయి సిద్ధాంతాలు వ్యతిరేకం అయిపోయి అహింసా సిద్ధాంతం వ్యతిరేకం అయిపోయి మహా యుద్ధం జరిగింది. దానిలో అమూల్యపాత్ర వహించినవారు యీ రాజకీయ బాధితులు. ఈ స్వాతంత్రం యుద్ధానికి కారణభూతులైనవారు రాజకీయ బాధితులు. అలాంటి దేశస్వాతంత్రంకోసం జరిగేయుద్ధకాలంలో యీ కమ్యూనిస్టువారేమి చేశారు ?

Sri T. Nagi Reddi:—Point of order, Sir పెద్దవారు మాట్లాడుతూవుండగా మాట్లాడడంబాగుండదని వూరుకున్నాను. ఈసమస్యకు సంబంధించని విషయాలు మాట్లాడుతున్నారు. వారు మాట్లాడిన తరువాత జవాబు చెప్పడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను. High Court విషయం మాట్లాడుతూ 1942, 43, 45 సంవత్సరాల్లో ప్రాణాలు అర్పించిన వారిగురించి మాట్లాడుతున్నారు. దేశంకోసం మా పార్టీవారుకూడా ప్రాణాలర్పించారు. బళ్ళారి జైలులో 1942 లో 5 గురిని కాల్చి చంపారు.

The Hon. Sri T. Prakasam:— ఎవరెవరు ప్రాణాలర్పించారో list యివ్వగలం. ఆపార్టీవారుకూడా జైలుకు పోయారు. విచారణ వచ్చినపుడు పూర్తి లిస్టు దాఖలు చేయగలను.

Sri T. Nagi Reddi:—అది మీసమస్య కాదు కదా.

The Hon. Sri T. Prakasam:—అదేమీ కష్టంకాదు. రాజకీయ బాధితుల భూమివిషయమై మీరు యెత్తారుకాబట్టి జవాబు యివ్వవలసి వచ్చింది. సరైన రాజకీయ బాధితులకు భూమి యిచ్చేలాగు చూస్తాం. నాగిరెడ్డిగారు శాంతంగా వినాలి.

Sri T. Nagi Reddi :—సంబంధంచని విషయం గురించి మాట్లాడుతున్నారు కనుక శాంతం ఎట్లావహించడం ?

The Hon. Sri T. Prakasam :—ఇందులో సంబంధించనివిషయం ఏమీ లేదు. మావల్ల స్వాతంత్రం వచ్చింది. మీపార్టీ వారు కొందరు ప్రాణాలర్పించారు కాని మీపార్టీకి చెందనివాళ్లు కొందరు గాంధిగారి దగ్గరకువచ్చి బ్రిటిషువాళ్లతో పోరాడడం కష్టం వాళ్లు బలవంతులు, యీపోరాటం విరమించండి అన్నారు.

Sri T. Nagi Reddi :—వారు గవర్నర్లు Chief Minister లు కూడా అయారు.

The Hon. Sri T. Prakasam:—కావలిస్తే మీరుకూడా గవర్నరు, ముఖ్యమంత్రి కావచ్చు. ఈస్థానాల్లో మీరే కూర్చోవచ్చు. దేశం కోశం త్యాగంచేసి ప్రాణాల్ని అర్పించేవారిని గౌరవించడం, వారికి పరిహారం, భూములు యివ్వడం మీ కమ్యూనిస్టు పార్టీవారుకూడా గుర్తించారు.

Sri T. Nagi Reddi :—పేదవాళ్ళకు.

The Hon. Sri T. Prakasam :—పేదవాళ్లకే, అర్హులైనవారికే, యీ భూముల్ని యివ్వడానికి ఏర్పాట్లు జరుగుతాయి. 8 వందల ఎకరాల భూమి ఎవరికో యిచ్చారని అంటూవుంటే నోరు తెరచుకొని విన్నాను. రాజకీయ బాధితులను ఖండించి ముక్కలు ముక్కలుగాచేస్తూ నాగిరెడ్డి గారు మాట్లాడడంవల్ల యింతదూరం చెప్పడం జరిగింది. దేశస్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వీరుల దేశభక్తిని గుర్తించడం అవసరం. అందుచేత ప్రభుత్వం యీకార్యక్రమం తలపెట్టింది. రెండో point యేమిటంటే High Court విశాఖపట్నం తీసుకువెళ్ళడం ఒక మహానేరం అని నాగిరెడ్డిగారు చెప్పారు. నేను యిదివరలో యిచ్చినవుపన్యాసాలు ఆయన దగ్గరవున్నట్లు నేను చెప్పినదానికి భిన్నంగా భంగంగా మాట్లాడుతున్నావనిఅన్నారు. Sri Baug pactగురించి నేను ఆవిధంగా యేమీచెప్పలేదు. Speech ప్రభుత్వ రికార్డులోవుంది. చూడండి. దేశంలో రెండుపార్టీలు ఏర్పడ్డాయి- రాయలసీమవారని, కోస్తాజిల్లావారనీ విడిపోయి తగవులాడుతున్నారు. వీరినికలుపడానికి ఆలోచించి రాయలసీమ వారికి తాత్కాలిక రాజధాని యిచ్చాము కాని శ్రీబాగు పాక్టు మీద ఆధారపడికాదు. అందుచేత ప్రతిపక్షనాయకులు జాగ్రత్తగా ఆలోచించి యిది సత్యమా, అసత్యమా అనియోచించి మాట్లాడాలి గాని పెద్ద లెక్చర్లు కొట్టడంవల్ల

రాయలసీమ కోస్తా జిల్లాలకున్న తగాదాలు సమసిపోవాలి. ఈ రాష్ట్రాన్ని సాగించుకోడానికి వచ్చాము గనుక యీరాష్ట్రము కోసము రాయలసీమ గొంతుకు త్రాడువేసి పట్టుకరావాలి. మేము ప్రతి పక్షసభ్యులమాదిరి గట్టిగా బల్లగుద్ది చెప్పలేక పోయినా పనికిమాలిన వాండ్లముకాదు. అబద్ధము చెప్పుతున్నారు. యీమాటలు చెప్పడానికి వారికి హక్కులేదు. న్యాయముకాదు. అందరిని కలుపుకొని ముందుకు పోవడమే నాఉద్దేశము. Government ఏర్పర్చడము విషయములో కూడ తగాదాలు వచ్చాయి. చివరకు Govt. ఏర్పడింది. హైకోర్టును విశాఖపట్టణములో పెట్టడానికి నిర్ణయించారు అనేది పెద్దనేరము క్రింద Notice లేకుండ ఆహ్వానము లేకుండ కారణాలు చెప్పకుండ తీర్మానము పెట్టారు అనిచెప్పుతున్నారు. విశాఖపట్టణములో హైకోర్టు పెట్టడానికి కారణాలున్నాయి. అక్కడ అనేకుల పరిస్థితులున్నాయి గనుకనే యీశాసనసభ members అందరికి ఎన్ని భేదాభిప్రాయాలున్న యీవిషయములో యేకాభిప్రాయానికి రావడానికి ప్రయత్నము చేశాను. యింతకాలము వరకు నిన్నటివరకు బంజరు భూములు తీర్మానము వరకు కూడ ఒక మోస్తరుగా నడుపుకొనివచ్చాము. గుంటూరులో పెట్టాలా ? బెజవాడలో పెట్టాలా ? లేకకర్నూలో పెట్టాలా ? లేక విశాఖలో పెట్టాలా ? అనే సమస్యను బాగుగా ఆలోచించుకొని discuss చేసుకున్నాము. నాకునమ్మకము యేమికల్గిందో చెప్పుతున్నాను. మీరంత తీవ్రవాదులైనప్పటికి కూడ మిమ్ములను ఖండించడమనేది నాఅభిప్రాయము కాదు.

మిమ్ములందరిని కూడ కలుపుకొని ముందుకుపోవాలనేనాఉద్దేశము. యీ ఉద్దేశముతోనే ఇదివరకు మీతో కలసి పనిచేసి ఎందుకు బయటకు వచ్చానో ఆకారణము మీకు చెప్పదలచుకోలేదు. ఎందుకంటే నేను ఔనంటే మీరు కాదంటారని నాకు తెలుసు నాకు నమ్మకమనేది వుంది. ఆనమ్మకము వుండబట్టే అనేక పార్టీలలోచేరాను. అనేక కార్యక్రమాలు నడిపాను నాకు మీకు ఎంత అభిప్రాయ భేదాలువున్న మిమ్ములను ఒకదారికి తీసుకువచ్చి ఒక కార్యక్రమాన్ని నడిపించడానికి సంసిద్ధులుగా చేయగలననే నమ్మకము కల్గింది. నేను కొంచెము విపరీత మనిషిని అని అనుకొంటారు. నిజంగా విపరీతమనిషినే. ఎట్లంటే గొంతుకోస్తారు వారితో కలియవద్దంటే, వాండ్లకే కత్తియిచ్చి వారిదగ్గర చేరుతాను. High Court విషయములో ఏవిధమైన పొరపాటులు

[Sri T. Prakasam] [1st March 1954

లేకుండ అందరు ఏకగ్రీవముగా ఒప్పుకుంటారనే నమ్మకము నాకుంది. మీరు ఎటుల మాట్లాడిన న్యాయము ఎట్లవుందని తెలుసుకుంటే మీ బుద్ధుల మార్చుకోడానికి అవకాశముంది. అందుచేత ఆవిధముగ High Court విషయములో కూడ మీబుద్ధిని మార్చుకోగలరని నానమ్మకము. మనకు మానవులకు, మానవజన్మము ఎత్తినతర్వాత అనుభవములో ప్రతి మనిషికికూడ బుద్ధుడైనసరే, రాజైనాసరే ఆఖరుకు కూలివాడైన సరే అందరికీ కూడ దేవుడు బుద్ధియిచ్చాడు. ఆబుద్ధినే ఇంగ్లీషులో Smaller Nature అని Bigger Nature అని అంటారు. అదే స్వల్ప బుద్ధి, అల్పబుద్ధి అని గొప్పబుద్ధి అని మనలోకూడ వుంది. మనము కొంతకాలము అల్పబుద్ధులముగా వుంటాము. మరికొంతకాలము గొప్పబుద్ధులముగా వుంటాము. సంగతులు అన్నీ తెలిసిన తరువాత గొప్ప బుద్ధి ఏలాగూవస్తుంది అట్లాగే మానవకోటి యావత్తు మారుతూ వస్తుంది. మానవుడు ఎవడూ పాతాళానికి అందరముగూడా ఆ విధంగా మాట్లాడుతూ కార్యక్రమాల్లో వ్యతిరేకంగా వున్నా, క్రమంగా మార్చుకొని న్యాయం ఎక్కడ వుందాఅని చెప్పడానికి శక్తిమీకు వుందనీ దానిమీద ఆధారపడి మీరు తగువులాడుకో వలసిన పని లేదని చివరకు ఒప్పుకుంటారనే ఆశతోటే High Court విశాఖపట్టణము పోవలసినదని చెప్పాను. నా అనుభవం మీకు వుండదు. నావూహాలు మీకు వుండవు. ఈ గవర్నమెంటు ఎలాగు పడిపోతుంది, మీరు పడిపోతారు అని అంటున్నారు. ప్రపంచం అంతాగూడా ఒక్కసారిగా ఒక్క బాంబుతో నాశనము చేస్తామనే దేశాలు ఏర్పడ్డాయి. ఇతర దేశాలవారు చూస్తూనే యున్నారు. కనుక ఏదీ శాశ్వతమని, పని చేస్తున్నటువంటిదిగాదు. పొట్టి శ్రీరాములుగారి బొమ్మ అక్కడ పెట్టుకున్నారు. ఆయనే దేముడని చెప్పుచున్నారు. ఆయన ప్రాణత్యాగము చేయడం చేత ఆంధ్రా స్వాతంత్ర్యము మనకు వచ్చిందని అనుకొని ఇది చేస్తున్నాము.

Sri T. Nagi Reddi :—పాతవుపన్యాసాలు చేయటం, అనవసరం.

The Hon. Sri T. Prakasam :—పొట్టి శ్రీరాములుగార్కిని ప్రతిష్ఠించాలని చెప్పి - ఒక మీటింగును ఏర్పాటుచేసి అందరిని ఒకేచోట్ల రమ్మన్నాము. వారిచేత తీర్మానం చేయించి- శ్రీ జవహాలాల్ నెహ్రూగారికి పంపాలని ఏర్పాటు చేశాము.

Sri T. Nagi Reddi :—ఆనాడు ఒక తీర్మానం జరపాలని

ఏర్పాటు చేసిన సంగతి న్యాయంగాదు. మాకు తెలియకుండానే, ఒక తీర్మానం అక్కడ తీసుకొని రావటం, దానిని ప్రతిఘటించడం జరిగింది. పంతులుగారు, యీ నాడు యీ విధంగా మాట్లాడుతారని అనుకోలేదు. ఆ తీర్మానం, అందరుగూడ ప్రతిఘటించారని పంతులుగారు తెలుసుకోవడం మంచిది.

The Hon. Sri T. Prakasam :—ఆ మాటెంగుది- ఒక తీర్మానంచేసి జవహరులాల్ నెహూౄగారికి పంపిస్తూవుంటే- మీరు పెట్టిన సవరణ ఓడిపోయింది.

Sri T. Nagi Reddi :—ఓడిపోలేదు. మా సవరణ నెగ్గింది. పెద్దవారిని, ఇంతకన్న బాధపెట్టటం నాకు యిష్టంలేదు. అప్పుడు మా సవరణ నెగ్గింది. మా సవరణతో- మేము బైటికి వెళ్లాము.

The Hon. Sri T. Prakasam :—వారికి పత్రిక ఒకటి వున్నది. విశాలాంధ్రపత్రిక దానిలో చూడండి.

(మధ్యలో- ఒకరు) ఆంధ్రప్రభలో లేదు.)

The Hon. Sri T. Prakasam :—ఆంధ్రప్రభ-మీకుతోడు. ప్రజలకు వ్యతిరేకంగా వుండేవారు- మా వారని, మీసిద్ధాంతము. ప్రకాశం ఓడిపోయి లేచిపోయారని, ఆ పత్రికలో వేశారు. యీ రోజున నాచేత మళ్ళీ ఆవి అన్నీ చెప్పించాలని చూస్తే- నేను ఏమీ చెప్పలేను. అప్పుడు ఒక తీర్మానం చేసుకొని ఆ తీర్మానము... ... ...

Sri T. Nagi Reddi :— ఆదినం ఒకతీర్మానం చేశాము. ఆ ప్రస్థాపన ఇక్కడ అనవసరము. దాని గురించి మీరు చెప్పింది నిజంగాదు. ఆ తీర్మానం తీసుకొని పోయి శ్రీ పొట్టి శ్రీరాములుగారి దిండుక్రింద పెట్టారని మీరు చెప్పబోతున్నారు. ఇవిసహించరాదని, చెప్పుచున్నాను. ఈ విధంగా పంతులుగారు మాట్లాడ డానికి వీలులేదు. దీనిని గురించి ఇక ముందు సాగనివ్వగూడదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

The Hon. Sri T. Prakasam :— మీరు రూలింగ్ చెప్పకుండానే శ్రీ నాగిరెడ్డిగారు చెప్పారు. నేను యీలాంటి వాటి కన్నిటికి భయపడేవాడనుగాను. ముఖ్యమైన విషయంలో మాట్లాడడానికి తాహతు లేకపోలేదు.

Sri T. Nagi Reddi :—On a point of order. I object to the speech of the Hon. Chief Minister completely. It is an important point of order and I want your ruling. This kind of talk cannot be allowed to go on here.

Mr. Speaker :—It is not strictly relevant to the question on hand. Let us revert to the subject proper.

Sri T. Nagi Reddi :—పొట్టి శ్రీరాములుగారి సంగతి నేనుగాదు మాట్లాడుతున్నది, నేను వాత్రేయ విషయమే అంటున్నాను.

The Hon. Sri T. Prakasam—:మీరు కుర్చీలో కూర్చుని, వున్నారు. యీ విషయములో యీసభ అక్కరలేదని, అడ్డంగా మాట్లాడటం- ఇట్లా మాట్లాడితే జరుగవలసిన పనులు ఏవీకావు. ఇంతవరకు నెమ్మదిగా పనులుచేసు కుంటూవచ్చాము. జాగ్రత్తగా ఒకరి నొకరముచేస్తున్నాము అందరితోకలిసి మంచిగా మాట్లాడుతున్నానేగాని మరి ఏమీగాదు.

High Court విషయములో విశాఖపట్టణం మంచిస్థానమని, అంతకంటె మంచిస్థానము వేరే లేదని ఈ తీర్మానము చేసుకున్నాము. ఇది శాసనసభలో ప్రవేశ పెట్టినతరువాత, దేశానికంతటికి వెల్లడిచేసిన తరువాత, దీనికి సంబంధించిన పూర్వప్రచరిత్రగురించి కొన్ని సంగతులు చెప్పవలసియున్నది గనుక చెప్పవలసిన సంగతులు చెప్పాను. High Court విషయములో, అంతకంటె మంచిస్థానాలు లేవు. గత ఆరు నెలలనుంచి ఈవిషయమై అందరము చర్చించు కొంటున్నాము. ఈ 6 నెలలనుంచి వీళ్లు చేసినటువంటి ఆక్షేపణాలు, చేస్తున్నటువంటి ప్రయత్నములు అందరికి తెలిసినవే. High Court విషయము అంత సులభమైన పనికాదు. ఊరకే ఎవరినో కొంతగూడదని కూర్చోపెట్టి consult చేసి వాళ్ళ అభిప్రాయాలు తీసుకొనిచేసే పనికాదు. దేశములో ఉండేటటువంటి అన్ని విషయములకంటె చాలా ఎక్కువ ప్రాధాన్యము, కష్టముతో కూడుకొన్నటువంటి శాంతితో కావలసినటువంటి వ్యవహారము! ఇంతకుముందు ఒకగౌరవసభ్యుడు, ప్రసంగిస్తూ యీహైకోర్టు విషయములో ఏదోకొంత జరిగింది, అందుకోసమై, అగస్మాత్తుగా ఈ తీర్మానంచేసి ఇక్కడ పెట్టదలచుకొన్నారు, అన్నారు. ఆయన ఆవిధంగా అనుకోవడం చాలా పొరపాటు. ఆయన ఆవిధంగా చెప్పడం చాలా విచారకరము. వెనుక ఒకసారి మొట్టమొదట జరిగినసభలో, నేనుప్రెసిడెంటుగా ఉండి,వీరందరు oppositionలో ఉన్నపుడు,ఆయనఒకఉపన్యాసంచేశారు ఆ చేసిన ఉపన్యాసములో వారు చెప్పిందేమిటంటే "ఈ పంతులుగారు ఆయనవాళ్ళకు ఆకులు, కాని వాళ్ళకు కంచాలు పెట్టేవాడు" అని చెప్పారు. అది ఒక నోటీసుగా భావించవలసి యుంటుందని అను

[Sri T. Prakasam] [1st March 1954

కొంటాను. దాన్నిగురించి తర్కించ దలచలేదు. ఆయన నాకు ముఖ్య స్నేహితుడు, స్వంతమనిషి కూడాను. అటువంటి వాడు ఈ విధంగా మాట్లాడడం విచారకరము. తాను చాతుర్యంగా మాట్లాడు తున్నానని అనుకొంటాడు. ఆయన లాయరు కావడం, practice చేయడం, కొన్నాళ్ళు దానిని suspend చేయడం, తరువాత మరల practice చేసి పెద్దలాయరు కావడం, అదంతా కూడ నేను ఎరిగినవాడను. అటువంటి వాడు ఇప్పుడు High Court విషయములో ఏదో జరిగింధి అవి అనటం విచారకరం. ఏమిజరిగిందో ప్రపంచానికే తెలుసు. Capital గుంటూరుకు వచ్చినాసరే రాకపోయినాసరే ఈ హై కోర్టు విశాఖపట్టణంలో ఉండ వలసింది అనే తీర్పుకు ఆయన వచ్చివుండవలసింది న్యాయంగా. కాని దిక్కులేని ఈ వాతావరణంలో ఎటువంటి వాళ్ళకు మనస్సులు భ్రమసి పోతూఉన్నాయి. ఆయన చెప్పిన మాటలకు నేను విస్తారంగా జవాబు చెప్పలేను. సాధారణంగా మనిషికి అల్పబుద్ధి, గొప్పబుద్ధి అని రెండు రకాలుగా బుద్ధిఉంటుంది. అందులో అల్పబుద్ధి, smaller nature పని చేసినప్పుడు, అనేకంగా కంటికిగాని, మనసుకుగాని కన్పిస్తాయి. అప్పుడు విరుద్ధంగా నడుచుకోవలసిన పని పడుతుంది. లేకపోతే, ఆయననాకు ముఖ్యుడు, స్నేహితుడు అటువంటివాడు క్రిష్ణానదీ Regulator cum road వ్యవహారము వచ్చి నప్పుడు, కూడ కూర్చొని చూచాడు. నేనుచూడలేదు గాని ఆయన చూచాడు నేను చేసి నటువంటి కార్యక్రమాన్ని. అంతా ఆఖరుఅయిన తరువాత సంజీవ రెడ్డి Shake hand ఇచ్చాడు. విశ్వనాథం Shake hand ఇచ్చాడు. ఇంజనీరు వెంకటక్రిష్టయ్య Shake hand ఇచ్చాడు. అయితే ఈయన నాముఖ్య స్నేహితుడు అయిగూడ shake hand ఇవ్వలేదు. Shake hand ఇస్తే ఏముంది చెప్పండి అందులో. అందులోనే అల్పబుద్ధి పనిచేస్తుంది అంటాను.

Sri N. V. L. Narasimha Rao :— చాలాపొరపాటు. ఎవరు shake hand ఇచ్చినా, ఇవ్వకపోయినా నాకేమీ అభ్యంతరము లేదు, అంతమాత్రాన అల్పబుద్ధి, స్వల్పబుద్ధి అనడం సరికాదు.

The Hon. Sri T. Prakasam :—అంటే బుద్ధికొంత స్వల్పమయి పోతుందని నిదర్శనంగా మాత్రముచెప్పాను. లేకపోతే స్వల్పవిషయంలో shake hand ఇచ్చేదాంట్లో ఆమనసు అంతాకూడ స్వల్పమయిపోయి, ద్వేషము ఉండేమో స్తరుగా అతను ఈశాసనసభలో చెప్పతూఉంటే

Sri T. Prakasam] [1st March 1954

